# సమర్థ సద్గురు

## ఆధ్యాత్మిక మాసపత్రిక

శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా

ఫోన్ (0863) 2293645, 2293862, 2293206.

web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com

సంపాదక వర్గము

డి.జె. బాలకృష్ణ లాల్

మిస్. పి. ఇందిరాదేవి

డా॥ యమ్. స్వర్ణముఖి

సంపుటి 39 సంచిక 2

పేజీలు 44

అక్టోబర్ 2018

5సం॥ల చందా రూ. 250

2సం॥ల చందా రూ. 120

సంవత్సర చందా రూ. 60

విడిప్రతి వెల...... రూ. 5

బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్, A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి. M.O, బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా

మేనేజరు

సమర్థ సద్గురు మాగజైన్

శ్రీకాళీగార్డెన్స్ - 522508, నంబూరు

గుంటూరు జిల్లా

printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL

**ఈ సంచికలో** ............................ ....... **పేజీ**

భద్రవాక్యం ........................................4

శ్రీబాబూజీ ఉవాచ........................................ 5

అమ్మమాట........................................ 8

కాళీఘాట్ కాళీ. ........................................10

శ్రీబాబు బృందావన ధామము - శ్రీ స్వామి నారాయణ్ అక్షరధామము ..........................13

బాబూజీతో నా అనుభవాలు ....................15

వార్తా లహరి ....... ........................ ....................18

భగవంతుని దయా స్వభావం ....................20

శ్రీకృష్ణ కర్ణామృతము ...............................22

యోగవాశిష్ఠము ........................................ 23

హైదరాబాద్ శాఖలో కార్యక్రమాలు....25

దుష్టుడితో స్నేహం ...............................28

శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు......................29

పరిప్రశ్న ........................................ ..31

అగర్తల ........................................34

కైవల్యోపనిషత్ ... ...............................36

సమర్థ సద్గురునాధుని దివ్యచరిత్ర.....39

విష్ణు కథలు ....... ........................ ....................41

# భద్ర వాక్యం

- పరాశర ప్రసాద్

## అమృతబిన్దూపనిషద్

1. మనోహి ద్వివిధం ప్రోక్తమ్ । శుద్ధంచాశుద్ధ మేవచ ।
అశుద్ధం కామ సంకల్పం । శుద్ధం కామ వివర్జితమ్ ॥

అమృతం కడవల కొద్దీ కావాలా? ఒక్క బిందువు చాలదా మానవుడు తరించడానికి? అలాగే గీత బోధించినట్లు ధర్మం అనేది ఏ కొంచెం ఆచరించినా మృత్యు భయం నుండి మానవుడు రక్షింప బడతాడు. మనస్సు అనేది రెండు విధాలుగా వుంటుందని ఉపనిషత్తు వివరిస్తోంది. అది యదార్థమేనా? అని సందేహం కలుగవచ్చు.

శ్రీ గురుదేవులు ఈ విషయాన్ని గురించి హెచ్చరిస్తూ "తాళం వెయ్యడానికి, తియ్యడానికి కూడా ఒకే చెవి అని మనందరికీ అవగతమే కదా! మనస్సు అనేది భావనా కేంద్రం. మనలో భావన ఏర్పడిన కేంద్రమే మనస్సు. ముందు 'నేను' అనే భావనయే మనస్సు ఉన్నది అనడానికి సంకేతంగా గుర్తించాలి. 'నేను' అనే భావన బాహ్య ప్రపంచంలోకి వెడితే అది ఒకటికి రెండయి, అనేకమై అంతులేకుండా పోతుంది. బాహ్య ప్రపంచంలోకి అడుగు పెట్టిన మనస్సు సంకల్పములు, కోరికలతో కూడి వుంటుంది. అది మనస్సును పెడదారి పట్టించే ప్రక్రియ. అందువలనే కామ సంకల్పాలతో కూడిన మనస్సును అశుద్ధ మనస్సు అంటారు. అయితే మనస్సు అనేది లేకుండా చేసుకోవటం అసంభవం కనుక మనస్సులోని వాసనా పరంపరలను రహితం చేసుకునే ప్రయత్నం చేయాలి. బహిర్ముఖమైన మనస్సులో అభావస్థితిని సాధించాలంటే దానిని అంతర్ముఖం చెయ్యాలి. బాహ్య దృష్టి నుండి మరలించాలి. అటువంటి భావనలు, సంకల్పములు, కోరికలు లేని మనస్సే శుద్ధ మనస్సు. అసలు వున్నది ఒక్కటే. అయితే మనస్సు ఊహించటం మొదలుపెట్టి, అసలు వున్నదానిని మరచి బాహ్యంగా వెదకటం మొదలుపెడితే మనస్సు సంకల్పాలతో నిండి అశుద్ధ మనస్సుగా వ్యవహరిస్తోంది. అశుద్ధం కామ సంకల్పం అంటే అదే సుమా. నేను అనే భావన కాకుండా తన ఉనికి యొక్క అనుభూతి కలగటమే శుద్ధ మనస్సుకి సంకేతము. సంకల్ప రహితమైన మనస్సే శుద్ధ మనస్సు. అక్కడ భావనకి, చింతనకి, పరితపించడానికి ఆస్కారము ఉండదు కదా!

# శ్రీబాబూజీ ఉవాచ - పరాశర ప్రసాద్

14-1- 1980

ఈరోజు ఉదయం శ్రీ బాబూజీ దర్శనార్థం సంపత్ (Indian express) ఎడిటర్ గారు, ఆంధ్రప్రభ ఎడిటర్ సుబ్రహ్మణ్యంగారు వచ్చారు. సంపత్‌గారు మాట్లాడుతూ "ధ్యానం చేస్తున్నా మనస్సు నిలకడ లేకుండా ఉంది బాబూ. సాధన బాగా జరగాలని మీ ఆశీస్సులు కోరుతున్నాను" అన్నారు.



శ్రీ బాబు మాట్లాడుతూ "ప్రతి మానవునికి అతి ముఖ్యమైనవి భక్తి , సజ్జన సాంగత్యము. సజ్జనుల సహవాసము వలన ఎప్పుడూ మంచి విషయాల గురించి మాట్లాడుకోవటం, మంచిని గురించే ఆలోచన చేయటం, మంచి అలవాట్లను కలిగియుండటం జరుగుతుంది. ఎప్పుడూ భగవంతునికి సంబంధించిన సంభాషణ చేయటం అలవాటు అవుతుంది. దుస్సాంగత్యము వలన దుర్జనుల అలవాట్లు మాత్రమే ఒంటపడతాయి.

ముఖ్యముగా సాధకులు సజ్జన సాంగత్యము మాత్రమే చేయాలి. సజ్జన సాంగత్యము ద్వారా భగవంతుని యందు భక్తి నిలుస్తుంది. భక్తి ప్రధానమైనది. పరమాత్మునియందు భక్తిలేని సాధన వ్యర్థం. అది శిరస్సు లేని మొండెము. మంత్రానికి బీజాక్షరం, ప్రణవం ఎంత ముఖ్యమో, సాధనకు భక్తి అంత ముఖ్యము. దుష్టసాంగత్యము వలన నాటబడిన చెడు బీజము విశ్వాసమును చెరచి పతనానికి దారితీస్తుంది.

సజ్జనులు తేనెటీగవంటివారు. తేనెటీగ పుష్పములపై మాత్రమే వాలి దానినుండి మకరందాన్ని గ్రహించి, తాను మధురాన్ని గ్రోలి, ఆ మధురాన్నే ఇతరులకు కూడ అందిస్తుంది. కనుక సజ్జనులను ఆశ్రయించటం వలన మధురమే లభిస్తుంది. వ్యర్థ ప్రసంగాలను చేయటం, దురభ్యాసాలను అలవాటు చేయటం, విషబీజములు నాటటం

దుర్జనుల సహజ లక్షణం. దీనివలన సాధకులు విశ్వాసాన్ని కోల్పోతారు. పాలను తోడుపెట్టిన వెంటనే కదిపినట్లయితే ఆ పాలు గట్టిపడి పెరుగుగా తోడుకోవు. ఈ విషయం మీకందరికి తెలిసినదే కదా! అప్పుడప్పుడే నిలబడుతున్న సాధకుని మనస్సు ఈగ వంటి దుర్జనుల సహవాసము వలన స్థిరపడదు. ఈగ ఎప్పుడూ దుర్గంధ పూరితమైన పదార్థములపైననే వ్రాలి, దానినుండి వ్యాధి జనకమైన పదార్థాలని ఒక ప్రదేశమునుండి వేరొక ప్రదేశానికి చేరవేస్తుంది. కాబట్టి మీవంటి సాధకులు సాధన మాత్రమేకాక సజ్జన సాంగత్యము, భగవంతుని విషయాలను గూర్చిన ప్రసంగాలు వినటము, విచారణ చేయటం ద్వారా భక్తిని పెంపొందించు కోవాలి. అప్పుడు మనస్సు పరమాత్మ వస్తువునే కోరుతుంది."

శ్రీ బాబూజీ సంపత్‌గారిని "ఎలా ఉంది?" అని ప్రశ్నించారు వారు "చాలా బాగుంది బాబు! ఈరోజు మీ ఉపన్యాసము" అన్నారు. శ్రీబాబు కల్పించుకొని "ఏ రోజైనా ఉపన్యాసము మీకు బోర్ కొట్టిందా?" అని అడిగారు. "లేదు బాబూ లేదు" అన్నారు వారు.

"పంచదార చిలకను ఎక్కడ కొరికినా మధురంగానే ఉంటుంది కదయ్యా! ఎక్కడైనా చేదుగా ఉంటుందా! ఇవాళ కాదు, పోనీ రేపు కొరికావనుకో చేదుగా ఉంటుందా! అదే భగవంతుని తత్వములోని గొప్పతనము" అన్నారు శ్రీ బాబు.

"మీకు నా బాల్యములో జరిగిన ఒక సంఘటన చెప్తాను. ధనవంతులైన కుటుంబీకులు, నాకు వారి ఇంటనే బస యిచ్చి అతి గౌరవంగా చూసేవారు. ఆ దంపతులకు ఒక పుత్రుడు, ముగ్గురు కుమార్తెలు. వారి పుత్రుడు చిన్నతనంనుండి గురుసాన్నిధ్యంలో పెరిగి ఇంగ్లీషు, తెలుగు, సంస్కృతము చదువుకొని పెద్దవాడయ్యాడు. గురుదేవుల ఉపదేశం కూడా పొందాడు. గురుదేవులంటే అమితమైన భక్తి విశ్వాసము. అయితే కళాశాల చదువు నిమిత్తము మద్రాసు వెళ్ళవలసి వచ్చింది.

మద్రాసులో ఇద్దరు స్నేహితుల దుష్టసాంగత్యము వలన సిగరెట్లు, సారాయి, జూదము మొదలైన వ్యసనాలకులోనై పతనం చెందాడు. అతడు ధనవంతుడు కావటం చేత ఆ దుర్జనుల్ని పోషించటానికి

కావలసినంత ధనం ఉంది. ఎంత ప్రయత్నించినా దుర్వ్యసనాలను మానలేదు. కాని గురుదేవులు ఇచ్చిన లక్ష్యార్థాన్ని మాత్రం నియమం తప్పకుండా నిత్యం పారాయణ చేస్తున్నాడు. పతనం చెందిన పుత్రుని రక్షించమని ఆ దంపతులు నన్ను వేడుకున్నారు.

నేను అతని తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు మద్రాసు వెళ్ళి వారి పుత్రునితో రెండు నెలలు గడిపినపుడు నాకు సిగరెట్లు కాల్చటం నేర్పటానికి ప్రయత్నించాడు. చూశారా! చివరికి దుష్ట సాంగత్యం ఏ స్థితికి తీసుకు వెళ్ళిందో? వాడు పతనం కావటమేకాక తనని సత్క్రమమార్గంలో నడిపించే గురుదేవుని స్థితిని సైతం మరపింపజేసిందంటే ఆలోచించండి.

నేను మద్రాసునుంచి తిరిగి వచ్చేశాను. కొలది కాలానికి ఆ జమీందారుగారు తన పుత్రునికి వివాహం చేశారు. అతని భార్య చాల మంచిది. తన పతి ఆనందానికి కావలసిన ధనం, వజ్రాలు, వైడూర్యాలు, బంగారం అన్ని ఇచ్చివేస్తుంది.

వ్యసనాలు ఎక్కువై ధనము విపరీతముగా ఖర్చయిపోయి హీన స్థితిలో ఒకసారి నన్ను రైలుస్టేషనులో కలుసుకొని ఏడిచాడు. క్షమించమని వేడుకొన్నాడు. నేను అతనిని హృదయానికి హత్తుకొని ఓదార్చి, అతని గృహానికి చేర్చాను. చివరకు నేను అతనిలో బాల్యంలో నాటిన బీజమే అతన్ని రక్షించి శేషజీవితాన్ని భగవద్ధ్యానములో గడిపాడు. చూశారా సజ్జన సాంగత్యము అనేది ఎంత అవసరమో సాధకునికి" అన్నారు శ్రీ బాబు.

**ప్రతి సన్యాసియును, ప్రతి భక్తుడును**

**స్త్రీలందరూ యోగ్యురాండ్రు అయిననూ, కాకున్ననూ వారిని ఆనందమయి అగు**

**జగన్మాత స్వరూపులుగానే భావించవలెను.**

\- శ్రీరామకృష్ణ పరమహంస

(గత సంచిక తరువాయి)

# అమ్మమాట

- జపమాల ప్రసాద

## పదవే పదవే పద పోదాం!

దక్షిణాయనం వచ్చింది. తొలిఏకాదశితో మొదలు. ఇక పండగలే పండగలు. దివ్యమైన ఆ అనంతశక్తిని లక్ష్మీమాతగా, శ్రీకృష్ణస్వరూపంగా, విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వర రూపంగా ఆరాధించుకున్నాం. త్రిమూర్త్యాతీత స్వరూపమైన గురురూపంగా ఆరాధించుకున్నాము. రామ తత్త్వాన్ని 16 రోజుల పాటు సుందరాకాండ ప్రవచనం శ్రవణం చేయటమే కాక, ఆ పరమ పురుషుని మనస్సులో బంధించి, మౌనంగా, ఏడురోజులపాటు ధ్యాన సప్తాహం పూర్తి చేసుకున్నాము. మనదే కదా భాగ్యం! శ్రీగురుదేవుల పరమమైన కృప వలన మన మనస్సులను నిరంతరం భగవత్తత్త్వంలో ఊరవేసి వుంచడానికి చక్కటి వాతావరణం, అభ్యాసం లభించాయి.



ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్న సాధకులు ధన్యులు. కాలం పరుగెడుతోంది. కాలమా, మనమా పరుగెడుతున్నది? ఇక త్వరలోనే అనంత శక్తి స్వరూపిణియైన జగన్మాతను మాతృరూపంగా ఆరాధించుకునే శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వచ్చేస్తున్నాయ్!

'పదవే పదవే పదపోదాం. అదిగో కనవే తల్లి పదం......
కరుణా రసమే - తేనె సోనలై కురిసే చల్లని చూపులు తల్లివి....
జీవితములు ఆ మాతృపూజలో
(జీవితములు మన అమ్మ సేవలో) పావనములు - కాగలవంట..............
పదవే పదవే పద పోదాం .......................' అని మనస్సును ప్రేరేపణ చేయండి.

అమ్మ తన చిన్ని చిన్ని పాదాలతో నాట్యం చేస్తూ, అనంత జగత్తుకి ఆధారమై నడిపిస్తోంది. బయట చూడకండి. - బహిర్ముఖంగా ఆవిడను వెదికితే తెలుసుకోవడం దుర్లభం. 'బహిర్ముఖ సుదుర్లభా' అని అమ్మ నామం. మీ లోకి చూడండి. మీ హృదయంలో అమ్మ నాట్యం చేయటం లేదా? మీరు గుర్తించడం లేదు. మన హృదయానికి స్పందన అమ్మ

అడుగులే. మీ అంతరంగంలో వెదకండి. ఆవిడ 'అంతర్ముఖ సమారాధ్యా' అని పిలువ బడుతోంది. చాలా సులభంగా గుర్తించ గలుగుతారు.

బియ్యంలోని రాళ్ళు ఏరినట్లుగా మీలోని గుణాలని ఏరేసుకోండి. ఇంద్రియాలతో కూడిన ఈ జీవితాన్ని సద్వినియోగ పరచుకోండి అని శ్రీ గురుదేవులు మనకింతటి పరమ భాగ్యాన్ని ప్రసాదించారు.

జాగ్రతో భయం నాస్తి అన్నారు. 'దేహోహం' అనే రాక్షసుడు దుర్గడు. వాడు మనని దేహమే నిత్యం, దేహమే నేను అనే భావనతో బాధలకి గురిచేస్తున్నాడు. వాడి నుండి మనం రక్షింపబడాలంటే అనంత శక్తి స్వరూపిణి అయిన అమ్మని ఆరాధించవలసినదే.

పంపు క్రింద నాచులాగా ప్రపంచవిషయాలు మనకి హాని కలిగిస్తున్నాయి. వాటి నుండి విడివడటం కోసమే మనకీ సత్సంగాలు, సంకీర్తనలు, సద్గోష్టులు, పారాయణలు, పురాణ ప్రవచనాలు, పూజలు, సేవలు, ధ్యానాది కార్యక్రమాలు. ఇన్నింటిలో మన మనస్సులని సత్యవస్తువుతో చేర్చి వుంచడానికి, శ్రీగురుదేవులు అందించిన దివ్యప్రసాదం.

కడుపునిండా దివ్య ప్రసాదాన్ని తినాలి. చెవులారా గురు బోధామృతాన్ని గ్రోలాలి; హృదయం నిండిపోయేలా వినాలి. హృదయంలో పదిల పరచుకోవాలి. మనలోకి చూడటం లేదు. బయటకు చూస్తున్నాము. 'అనంతశక్తి నీలోనే వుంది. దానిని గుర్తించు' అంటున్నారు శ్రీగురుదేవులు. నీ మనస్సు చేతనే, నీ మనస్సు చేసే తప్పులను నీవు గుర్తింప చేయాలి. ఇది సాధించడానికి, జగన్మాత కృపని పుష్కలంగా సంపాదించడానికి మనకి అమోఘమైన అవకాశం శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు. అఖండ భక్తి, జ్ఞాన, వైరాగ్యములను అఖండ సాధనా సంపత్తిని ప్రసాదించి శ్రీగురు పాదుకలు, జగన్మాత మనలను సదా కాపాడు గాక! సుఖీభవ! సుఖీభవ!

జ్వరం వచ్చినప్పుడు ఆ బాధను ఎలా అనుభవిస్తావో,
అలాగే ఆత్మానందాన్ని కూడా ఈ శరీరంతోనే అనుభవించాలి.
చనిపోయిన తరువాత సాధించేది బూడిద, ఎత్తిపోతలే!

\- శ్రీశ్రీశ్రీ బాబూజీ మహరాజ్

# కాళీఘాట్ కాళీ

- రమణ ప్రసాద్

కొలకత్తా (వెస్ట్ బెంగాల్)లో కాళీఘాట్‌లో ఈ కాళీ మందిరం ఉన్నది. ఈ మందిరంలో కాళీమాత విగ్రహం ప్రతిష్ఠింపబడి వున్నది. గంగానదిలో కాళీఘాట్ ఒడ్డున ఉన్నది కాబట్టి ఈ మందిరాన్ని కాళీఘాట్ కాళీ దేవాలయం అని పిలుస్తారు. కాలక్రమంలో గంగానది మందిరం నుండి దూరంగా జరిగింది. ప్రస్తుతం గుడిప్రక్కన 'ఆది గంగ' అనే కాలువ వుంది. అది హూగ్లీనది (గంగానది) లోకలుస్తోంది.



కాళీఘాట్ 51 శక్తి పీఠాలలో ఒకటి. దక్షయజ్ఞంలో భంగపడిన 'సతి' (దాక్షాయని) యజ్ఞకుండంలో పడి ఆహుతి చేసుకోగా శివుడు అక్కడకు వచ్చి రుద్ర తాండవం చేస్తూ సతి శరీరాన్ని తీసుకు వెళ్తుంటే శ్రీ విష్ణుమూర్తి శివుని శాంతపరిచేందుకు తన సుదర్శన చక్రంతో సతి శరీరాన్ని ఖండిస్తాడు. సతి కుడికాలి బొటనవ్రేలు కాళీఘాట్‌లో పడింది. అనాటి నుండి అక్కడ ఈ కాళీ మందిరం వెలసి వేలాది భక్తులతో కొలువబడుతోంది. 'చౌరంగ గిరి' అనే సాధువు అర్చన చేస్తూ వుండేవాడు కాబట్టి ఈ ప్రదేశానికి 'చౌరంగీ' అని పేరు వచ్చింది. ప్రస్తుతం ఉన్న ఈ మందిరం సుమారు 200 సంవత్సరాల క్రితం శ్రీ 'సబర్ణ చౌధరి' అనే భక్తుడు 1809లో కట్టించాడు.

ఈ మందిరం వెస్ట్ బెంగాల్ లోని కాళీ మందిరాలలో విశిష్టమైనది. ఆత్మారామ్ బ్రహ్మచారి, బ్రహ్మానందగిరి అనే ఇద్దరు సాధువులు దీనిని నిర్మించారు. మూడు పెద్ద కనులు, నాలుగు చేతులు, పొడుగ్గా బయటకు చాచుకొని వచ్చిన నాలుక - ఇవి బంగారంతో చేయబడినవి. అమ్మవారి నాలుగు చేతులలో, ఒక చేతిలో శుంభుడు

అనే రాక్షసుని చంపిన కత్తి, ఇంకొక చేతిలో శుంభుని తల, మిగిలిన రెండు చేతులలో అభయహస్తం వరద ముద్ర ఉండి అనునిత్యం కొలిచే భక్తులకు అభయం ఇస్తూ ఉంటాయి.

**శ్రీబాబూజీ మహరాజ్ భక్తులతో కాళీమాత దర్శనం**

అవి నేను దుర్గాపూర్‌లో దామోదర్ వ్యాలీ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న రోజులు. శ్రీ బాబూజీ మహరాజ్ వారు కొలకత్తా వస్తారని, వారు డాక్టర్ అహోబలరాజుగారి ఇంట్లో దిగి వున్నారని తెలిసింది. సౌత్ కొలకత్తాలో హిందూస్తాన్ పార్క్ దగ్గర ఉంది వారి ఇల్లు. నేను హిందూస్తాన్ పార్క్ దగ్గర బస్సు దిగి కాలినడకన వారి ఇంటికి చేరుకొన్నాను. శ్రీబాబు కొంతమంది భక్తులతో వచ్చి ఉన్నారు. నాకు శ్రీబాబూజీ మహరాజ్ వారి దర్శనం అయింది. ఆ మధ్యాహ్నం శ్రీబాబు కాళీఘాట్ అమ్మవారి దర్శనానికి భక్తులతో బయల్దేరారు. ముందుగా విక్టోరియా మెమోరియల్ చూశాము. శ్రీబాబు మాతో 'మనమంతా ఇక్కడి విశేషాలు చూడటానికి వచ్చాము. కనుక అందరం సరదాగా ఉండాలి' అన్నారు. ఎప్పుడూ జ్ఞానదృష్టిలో ఉండే బాబు భక్తులను అలరించటం కోసం సరదాగా మెసిలారు.

అక్కడనుండి బయల్దేరి కాళీఘాట్ కాళీ మందిరానికి వెళ్ళాము. నేను లోగడ కూడా ఈ మందిరానికి వెళ్ళి ఉన్నాను. మందిరంలోకి కుడివైపునుండి ప్రవేశించి, ఎడమవైపు బయటకు రావాలి. కుడివైపు మెట్లు దిగితే కాళీమాత దర్శనం అవుతుంది. అక్కడ మందిరంలో అర్చకులు విగ్రహం చుట్టూ ఉండి విగ్రహం మీదనుంచి సిందూరం తీసి, భక్తులకు పెట్టి దక్షిణ అడుగుతూ ఉంటారు. ఒక్కోసారి సరిగ్గా దర్శనం కూడా అవదు. అర్చకుల బారినుండి తప్పించుకొని బయటకు రావటం చాలా కష్టం. వారు స్పెషల్ పూజలు చేయిస్తామని భక్తుల వెంట పడతారు. మరి ఇప్పుడు ఎలా దర్శనం అవుతుందో చూడాలి అనుకొన్నాను. నా మనస్సులో శ్రీ బాబు ఎలా దర్శించుకుంటారో, ఈ అర్చకుల బెడద ఎలా తప్పించుకంటారో అని భయం కలిగింది.

శ్రీబాబు అమ్మ ఎదుటకు రాగానే, ఎవరో, 'ఏ సాధు మహాత్మా హై!' అన్నారు. వెంటనే అక్కడి ప్రధానార్చకులు కాళీమాత విగ్రహం మీదనుంచి ఒక పూలమాల తీసి శ్రీబాబు మెడలో వేశారు. నాకు ఆశ్చర్యం, సంతోషం కలిగాయి. ఈ లోపుగా భక్తులందరం దర్శనం

చేసుకొని బయటకు వచ్చాము. శ్రీబాబు నాతో, 'అమ్మ పాదాలు తాకి నమస్కారం పెట్టుకున్నావా?' అన్నారు. నేను 'లేదు' అన్నాను. శ్రీబాబు 'సరే ఇప్పుడు వెళ్ళి అమ్మ పాదాలను తాకి నమస్కరించుకొని రా!' అని ఆజ్ఞాపించారు. నేను వెళ్ళి అమ్మ పాదాలకు నమస్కరించుకొని బయటకువచ్చాను. బయట చాలా మంది బిచ్చమెత్తుకొనే వాళ్ళు వుంటారు. శ్రీబాబు ఒక డబ్బాలోనుంచి చిల్లర నాణేలు తీసి వారికి అందేటట్లుగా విసిరారు. వారు ఎంతో ఆతురతతో ఆ నాణేలు తీసుకొన్నారు. ఆలయంలో భక్తులు ఏ దక్షిణలు ఇచ్చారో నాకు తెలియదు గాని శ్రీబాబు అర్చకులకు ఏ దక్షిణా ఇవ్వలేదు సరికదా శ్రీబాబు అర్చకుల మన్ననలను అందుకొన్నారు. ఈ విధంగా మాకు శ్రీబాబూజీ మహరాజ్ వారి ఆశీస్సులు, జగన్మాత అనుగ్రహం లభించాయి.

## పెదనింద్రకొలను శాఖలో కార్యక్రమాలు

**అక్టోబర్ 2018**

04 గురు - శ్రీగురుదశమి - రాత్రి 7గం. శ్రీసద్గురుపాదపూజ.

15 సోమ - మూలా నక్షత్రం, సరస్వతీ పూజ; ఉదయం 11గం.లకు కుంకుమ పూజలు.

17 బుధ - దుర్గాష్టమి - ఉదయం 11గం.లకు కుంకుమ పూజ.

18 గురు- మహర్నవమి

19 శుక్ర - విజయదశమి - ఉదయం 11గం.లకు సామూహిక కుంకుమ పూజలు. భక్తసమారాధన.

24 బుధ - ఆశ్వీయుజ పౌర్ణమి; శ్రీ మాతాజీ జన్మదిన మహోత్సవం - రాత్రి 7గం.లకు శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

25 గురు - శ్రీ మాతాజీ సత్సంగం, సద్గురుపాదపూజ.

**నవంబర్ 2018**

02 శుక్ర - శ్రీ గురుదశమి - రాత్రి 7గం.లకు శ్రీ సద్గురుపాద పూజ.

06 మంగళ - నరక చతుర్ధశి

07 బుధ - దీపావళి

23 శుక్ర - కార్తీక (గురు)పూర్ణిమ, గురునానక్ జయంతి, ఉదయం 11గం.లకు శ్రీసద్గురుపాదపూజ, భక్త సమారాధన



# శ్రీ బాబు బృందావన ధామము - శ్రీ స్వామి నారాయణ్ అక్షర ధామము



(గత సంచిక తరువాయి)

శ్రీబాబు, "నేను సంచరిస్తుంటే ఒకాయన తన వెంట వస్తున్నట్లు గమనించి,"మీరెవరు?"అని అడిగితే,"నేను హనుమానుడను. నీకు తోడుగా ఉండమని జగజ్జనని పంపింది. అని చెప్పాడు. ఆయనకు నమస్కరించి ముందుకు సాగాను. మిల మిల మెరిసే దేహంతో ఒక పండు ముత్తైదువు కనిపించింది. ఆమె"నేను నీకు అమ్మను రా!జగజ్జననిని రా! అని ఒళ్ళంతా నిమిరి, బుజ్జగించి, కామాక్షి పళ్ళను తినిపించి, జ్ఞాన క్షీరాలను ఇచ్చి ఇలా అన్నది, "నేను నిన్ను సర్వదా కంటికి రెప్పలా కాపాడుకుంటాను. నీకు మారుతిని తోడుగా వుంచుతున్నాను. ఎక్కడున్నా నిర్భయంగా సాధన చేసుకో! సదా నా ఆశీస్సులు నీ పై వుంటాయి. సర్వజీవకోటి సంక్షేమాన్ని, విశ్వశాంతిని, లోక కళ్యాణాన్ని నీ ధ్యేయంగా నిలుపుకుని సాధన చెయ్యి. నీ మాటే నా మాట అవుతుంది. నీ అడుగే నా అడుగు. పంచభూతాలు, సూర్య చంద్రాదులు నీ అధీనంలో ఉంటారు. నీ యశస్సు దిగంతాలు నిండుతుంది. సకల జీవకోటికి సేవ చేసుకో. నాగేంద్రుడు ఎప్పుడూ నీకు రక్షణ ఇస్తుంటాడు. తరించే మార్గాన్ని నిస్సంకోచంగా, నిర్భయంగా మానవాళికి అందించు. నీ వలన ఎందరో తరిస్తారు. ముందుకు సాగి పో! విజయోస్తు! అని అమ్మ నన్ను ఆశీర్వదించింది" అని వారే స్వయంగా తెలియజేశారు.

దివ్య తేజస్సుతో ఒక మహర్షి, జగన్మాతమూర్తితోను, హనుమానుని మూర్తితోను ఉన్న దేవతార్చనను నాకు ప్రసాదించారు. అమ్మ, "ఇది సదాశివుని ఆజ్ఞతో నీకు ఈయబడింది. భక్తి శ్రద్ధలతో నిత్యం పూజించుకో. అది నీకు, లోకానికి ఎంతో మేలు చేస్తుంది" అని చెప్పింది అన్నారు శ్రీబాబు.

శ్రీ స్వామి నారాయణ్
తల్లి దండ్రులు వారికి పెట్టిన పేరు ఘనశ్యామ్ పాండే. 1781లో ఛపయ్యాలో జన్మించారు. ఆ రోజే శ్రీరామనవమి కావటం విశేషం. వీరి అన్నగారి పేరు రామ ప్రతాప్ పాండే. తమ్ముడి పేరు ఇచ్చారామ్ పాండే. ఏడేళ్ళకే వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఇంకా రామాయణ మహాభారత కావ్యాలలో నిష్ణాతుడైనాడు.

చిన్నతనంలోనే తల్లి దండ్రులు గతించటంతో,తీవ్ర వైరాగ్యంతో 11 ఏళ్ళ ప్రాయంలో (29.06.1792) సత్యశోధనకై ఇల్లు విడిచాడు. పర్యటన కాలంలో అతని పేరు 'నీలకంఠ్ వర్ణి'. దేశంలో పలు ప్రాంతాలు దర్శించాడు. నేపాల్ వెళ్ళాడు. నిజమైన జ్ఞాన సంపద ఎక్కడ దొరుకుతుందా? అనే ఆరాటంతో ఎన్నో ఆశ్రమాలు, మఠాలకు వెళ్ళాడు. హిందూమత ఆధ్యాత్మికతకు నాలుగు ముఖ్యాంగాలైన -వేదాంతము, సాంఖ్యము,యోగము, పంచతత్వములు - ఇవి ఏ ఏ ఆశ్రమాలలో సరి అయిన పద్ధతిలో ఆచరిస్తున్నారో తెలుసుకోవాలనే తృష్ణతోనో ఎన్నోచోట్లకు వెళ్ళి అయిదు ప్రశ్నలు వేసేవాడు:

జీవుడెవరు?
ఈశ్వరుడెవరు?
మాయ అంటే ఏవిటి?
బ్రహ్మ అంటే ఏమిటి?
పరబ్రహ్మమంటే ఏమిటి?

నేపాల్‌లో ఉన్నప్పుడు యోగాచార్య 'గోపాల్ యోగి' వద్ద 'అష్టాంగ యోగం' 9 నెలలలోనే అభ్యసించాడు. నేపాల్‌లో ఉన్నప్పుడు నేపాల్ రాజైన 'రాణా బహదూర్ షా'వారు కడుపునెప్పితో తీవ్రంగా బాధ పడుతుంటే, నీలకంఠ్ ఆయనను రోగవిముక్తునిగా చేశాడు. ఆ రాజు నీలకంఠ్ కోరిన ప్రకారం చెరసాలలో ఉన్న అనేకమంది సాధువులను కారాగారంనుండి విడుదల చేశాడు. ఆ తరువాత పూరీలోని జగన్నాథ స్వామిని దర్శించాడు. బదరి, రామేశ్వరం, నాసిక్, ద్వారక , పండరపుర్ మొదలైన క్షేత్రాలు దర్శించాడు.

-సశేషం

## బాబూజీతో నా అనుభవాలు - లక్ష్మి

"నువ్వు అనుకుంటావా?","నువ్వు అనుకుంటావా?","నువ్వు అనుకుంటావా?" అని మూడు సార్లు రెట్టిస్తూ అడిగారు శ్రీబాబు లక్ష్మిని. ఎప్పుడు అంటే....

భీమడోలులో శ్రీ బాబు శ్రీ కె.పి రాజుగారింటికి(శ్రీరాజా శివానంద్ గారి తండ్రిగారు) వెళ్తున్నారు. దారిలో లక్ష్మి తన కుమారుడైన ఒక నెల పసికందుని శ్రీబాబుకు చూపించాలని ఆరాట పడుతోంది. శ్రీబాబు ఆగి చూస్తారో చూడరో అనుకుంటుండగా, శ్రీబాబు ఆగి ఆమెను ఆప్యాయంగా పలకరించారు. ఆమె ఆనందానికి అవధులు లేవు. ఆమెను పలకరించి శ్రీబాబు ముందుకు సాగారు.

ఇంతలో ఆమెకు గుర్తుకొచ్చింది. అక్కడ తోటలో కాసిన దోర జామకాయలను శ్రీబాబుకు సమర్పించాలని. వెంటనే కొన్ని జామకాయలను కోసి శ్రీబాబు వద్దకు పరిగెత్తింది. దయామయుడైన శ్రీబాబు "ఏమమ్మా?" అని పలకరించారు. లక్ష్మి, " బాబూ! ఇక్కడ తోటలో జామకాయలని మీకోసం కోసితెచ్చాను. మీరు స్వీకరిస్తే.... అన్నాను అర్థోక్తిగా''. శ్రీబాబు ఒక జామకాయను తీసికొన్నారు. అక్కడ ఆడుకుంటున్న బాలురకు ఆ జామకాయని ఇస్తూ... ఏమమ్మా? ఈ పిల్లలు ఈ జామకాయ తింటే నేను తిన్నట్లే. మరి ''నువ్వుఅలా అనుకుంటావా?","నువ్వు అనుకుంటావా? అలా అనుకుంటావా"అని మూడు సార్లు రెట్టించి అడిగారు. నేను, " అనుకుంటాను బాబూ!" అన్నాను. మరి నేను వెళ్ళి రానా?" అని అన్నారు. నేను "వెళ్ళి రండి" అన్నట్లుగా తల ఊపాను. శ్రీబాబు ముందుకు కదిలారు. అంత ప్రేమ వర్షం నా వంటి సామాన్యురాలిపై కురిపిస్తారని నేను ఊహించలేదు. అట్టి దయామయులు శ్రీ బాబు.

"జీవితం ఎప్పుడూ ఒకేలాగా సాగదు. ఒడుదుడుకులు తప్పవు. 2004వ సంవత్సరంలో నా కుమారుడు హఠాన్మరణం చెందాడు. ఆ దుఃఖాన్ని భరించలేక మనశ్శాంతిని వెదుక్కొంటూ ఈ ఆశ్రమానికి వచ్చి చేరాను". అప్పటినుంచి ఆశ్రమంలో సేవ చేస్తూ ఉండిపోయాను.

2008 వ సంవత్సరంలో శ్రీ మాతాజీ నాకు లక్ష్యార్థాన్ని ప్రసాదించారు. దీక్ష ఇస్తూ అమ్మ,"ఇక నుంచి బాబే నీ బిడ్డ అనుకో.

అనుకుంటావా? అనుకుంటావా? అనుకుంటావా?" అని లోగడ శ్రీబాబు నన్ను అడిగినట్లుగా రెట్టించి అడిగారు."అనుకుంటానమ్మా? " అన్నాను. మరి బాబే కదా అమ్మ రూపంలో నన్ను ప్రశ్నించింది? బాబుకి అమ్మకి తేడా ఎక్కడిది?"

ఆమె పేరు వేగేశ్న రామలక్ష్మి. భీమడోలు వాస్తవ్యులైన శ్రీ తమ్మిరాజుగారి కుమార్తె. ఆశ్రమ వాసం చేస్తూ శ్రీరామలింగేశ్వర ఆలయంలో తమ సేవలను అందించారు. కొంతకాలం "ఇంక్వైరీ"లో తమ సేవలను అందించారు. ఇటీవల ఆమె అనారోగ్యానికి గురి అవటంతో శ్రీమాతాజీ ఆమెకు "ఆశ్రితాశ్రయం"లో (హోమ్ ఫర్ ఎల్డర్స్ )లో చేర్పించి ఆమె బాగోగులను చూసుకుంటున్నారు. ఇప్పటికీ శ్రీ లక్ష్మిగారు ఆశ్రమంలో జరిగే అన్ని కార్యక్రమాలలో పాల్గొని ఇతోధికంగా తమ సేవలను అందిస్తున్నారు.

"మూడు నెలల క్రితం (జూన్ 2018) నా రోగం తీవ్రరూపం దాల్చింది. డాక్టర్ అశోక్ గారు చికిత్స చేసి ఆక్సిజన్ పెట్టారు. నన్ను బృందావనానికి తీసుకొని వచ్చి నమస్కారం చేయించారు. నేను లక్ష్యార్థం విడవకుండాచేస్తూనే ఉన్నాను. శ్రీబాబు దయ వల్ల నా రోగం నయమైంది. ఆ తరువాత హాస్పిటల్‌లో నా కడుపులోనుండి నీరు తీశారు. నా ఆరోగ్యం కుదుట పడింది. నాకు ప్రతి పదహారు , పదహేడు రోజులకు నీరు తీస్తారు. కాని ఆశ్చర్య కరమైనది ఏమిటంటే జూన్ నెలలో నీరు తీసిన తరువాత ఇంత వరకు నీరు తీయాల్సిన అవసరం రాలేదు. ఎందువల్ల అంటే నేను నిరంతరం చేస్తున్న లక్ష్యార్థమే నాకు స్వస్థత చేకూర్చి నాకు మాటి మాటికీ నీరు తీసే అవసరం లేకుండా చేసింది.

దీని వల్ల లక్ష్యార్థం నిరంతరం చేసుకోవటం వల్ల నా ఆరోగ్యం ఎలా కుదుట పడిందో అందరికీ తెలియపరచాలని, అందరూ అదే విధంగా లక్ష్యార్థ సాధన చేసేవారికి ఇహ పరాలలో ఏ లోటూ రాకుండా శ్రీ బాబు ప్రసాదించిన లక్ష్యార్థం రక్షణ కవచంగా రక్షణ చేసి కాపాడుతుందని విశ్వసిస్తున్నాను. ఇది అందరికి తెలియాలని ఆనందంగా నా అనుభవం మీ అందరితో పంచుకుంటున్నాను."

# శుభాభినందనలతో ...



INDIGENEOUS anadig MAKE
CAKT-02, CAKT-05, CAKT-06 & TAK-011-03
ENGINE ROOM INSTRUMENTATION FOR EKM SUBMARINE
INDIGENOUS INSTRUMENTS FITTED ON
• INS SINDHUKESRI
• INS SINDHUGHOSH
• INS SINDHUSHSTRA
• INS SINDHURAJ
• INS SINDHUKIRTI
• INS SINDHUVIR
• INS SINDHUVIJAY
anadig systems

# వార్తా  లహరి

**ఆగస్టు 2018**

01 బుధవారం - శ్రీ మాతాజీ లండన్‌లో శ్రీ వెంకట్ వారి ఇంటికి వెళ్లి 03 శుక్రవారం రోజున (7. ఒబ్రాన్ వే, ఆక్స్‌లే పార్క్) లో త్రయాహ్నిక దీక్ష శ్రీ వెంకట్ దంపతులచే ప్రారంభించారు. కార్యక్రమాలు - తె.జా 4 గం.లకు సుప్రభాతం, ప్రార్థన; 6గం.లకు తీర్థ ప్రసాదములు; 9గం.లకు మొదటి రోజున - విఘ్నేశ్వర పూజ; కలశ స్థాపన. సత్సంగ త్రయాహ్నిక దీక్ష ప్రారంభమయినది; ఆ తువాత సహస్ర నామార్చన; సంకీర్తన; బోధ తదనంతరం 1 గంట ధ్యానం జరిగాయి. తీర్థ ప్రసాదాలు మహానివేదన వితరణ; సాయంత్రం 4 గం.లకు సంకీర్తన; ధ్యానం; అభిభాషణము; నీరాజనము, మంత్ర పుష్పం; 7గం30.నిలకు మహాప్రసాద వితరణ; 8గం.30 నిలకు పవళింపు సేవ జరిగాయి.

04 శనివారం ; 10గం.30 నిలకు శ్రీ సత్యన్నారాయణ వ్రతంతో జగన్మాత సామూహిక కుంకుమ పూజలు మాంక్‌స్టన్ పార్క్ కమ్యూనిటీ సెంటర్, మిల్టన్ కేన్స్‌లో జరిగాయి. తదనంతరం అభిభాషణ, మహా ప్రసాద వితరణ; ఆ సాయంత్రం యజమానుల స్వగృహంలో 5 గం.లనుండి 7 గం.30నిల వరకు సంకీర్తన, అభిభాషణ, నీరాజన మంత్ర పుష్పములు. మహాప్రసాద వితరణ, పవళింపు సేవ జరిగాయి.

05 ఆదివారం నిన్నటి మాదిరిగానే ప్రొద్దుట కార్య క్రమాలు జరిగాయి. మధ్యాహ్నం దీక్షా విరమణ మహా మంగళ హారతి, ఆశీర్వచనము జరిగాయి.

08 బుధవారంనాడు శ్రీ మాతాజీ లండన్ నుండి బయల్దేరి చెన్నైకి 09 గురువారం తె.జా 3గం.30నిలకు చేరారు.

10 శుక్రవారం పావులూరులో జరిగే ఏకాహంలో పాల్గొన్నారు. 11వ తేదీకి ఆశ్రమం చేరారు.

13 సోమవారం సద్గురు పాద పూజ జరిగింది.

14 మంగళవారం గురుభక్తుల ఆరాధన జరిగింది.

15 బుధవారం ; 16 గురువారం ఆశ్రమంలో శ్రీ సద్గురు పూజ, భక్త సమారాధన జరిగాయి

19 ఆదివారం నుండి 26 ఆదివారం వరకు తణుకులో శ్రీ తుమ్మలపల్లి శివ గారి సత్రంలో సత్సంగ సప్తాహం జరిగింది.

27 సోమవారం నుండి 11 సెప్టెంబర్ మంగళవారం వరకు ఆశ్రమంలో శ్రీరామానుజదాసు గారిచే సుందర కాండ ప్రవచనం జరిగింది.

30 గురువారం శ్రీ దాసరి మాధవ ప్రసాద్ దంపతుల గృహ ప్రవేశం. శ్రీ సద్గురు పాద పూజ జరిగాయి.



స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగంగా మన ఆశ్రమ బాబూజీ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పెదకాకాని గ్రామ రహదారులు శుభ్రపరస్తున్న దృశ్యాలు.



# భగవంతుని దయా స్వభావం

- మురళి

ఒక యువకుడు ఆ దేశపు రాజుగారి సహాయంతో మహావిద్యాలయంలో విద్యను అభ్యసిస్తుండేవాడు. అతని తల్లిదండ్రులు అతనికెప్పుడూ 'ఈ దేశపు రాజు ఉన్నత శ్రేణికి చెందిన జ్ఞాని, యోగి, మహాపురుషుడు. అతడు అవ్యాజముగానే ప్రేమ, దయ చూపుతాడు. అతనికి మనపై చాలా దయ ఉన్నది. మేము మరణిస్తే నువ్వు బాధ పడవద్దు. మహారాజుగారి దయ మా మీద కంటె నీ మీదే ఎక్కువగా ఉంది' అని బోధిస్తూండేవారు. వారి ఉపదేశాన్ని బట్టి ఆ యువకుడు అలాగే భావిస్తుండేవాడు. కొన్నాళ్ళకు అతని తల్లిదండ్రులు మరణించారు. కాని అతను దుఃఖపడలేదు. అతని తోటి విద్యార్థులు ' నీ తల్లిదండ్రులు మరణించినా నీలో విషాదఛాయలు లేవు. నీ పాలన పోషణ ఎవరు చూస్తారు?' అని ప్రశ్నించారు. దానికా యువకుడు 'నాకు విషాదము ఎందుకు? నా తల్లిదండ్రుల కంటె ఎక్కువగా నాపై దయను ప్రేమను చూపించే పరమ శ్రేయోభిలాషి మా మహారాజుగారు. నాకు వారే ఆధారము' అని సమాధానము చెప్పాడు.

అతని మాటలు విని అక్కడి ప్రధానాధ్యాపకుడు చాలా ఆశ్చర్యపడ్డాడు. ఆయన రాజ్య కార్య నిర్వాహక వర్గ సభ్యుడు. ఆ యువకునికి రాజుపట్ల ఉన్న భక్తిశ్రద్ధలను ఆయన వర్గ సమావేశ సభలో రాజుగారికి తెలియజేశాడు. అది విన్న రాజుగారు ఆ యువకునికి చదువు కోసమే కాక, అన్నపానాదుల ఏర్పాటు కూడా చేసి, అతని పాత ఇంటిని బాగు చేయించవలసినదిగా ఆజ్ఞాపించాడు. కొన్ని రోజుల తరువాత కొత్త యింటి నిర్మాణం కోసం పాత యింటిని రాజోద్యోగులు కూలగొట్టటం చూసి, సహ విద్యార్థి పరుగుపరుగున వెళ్ళి యువకునికి తెలియజేయగా, ఆ యువకుడు ఆనందపడి 'ఆహా! రాజుగారికి నాపై ఎంత శ్రద్ధ! ఎంత ప్రేమ!' అన్నాడు. ఆ మాటాలు విన్న ప్రధానాధ్యాపకుడు ఆ యువకునికి రాజుపైగల ప్రగాఢ విశ్వాసానికి ఎంతో ఆశ్చర్యపోయాడు.

తదుపరి సభాసమావేశములో ఆ రాజుగారు 'నేను వృద్ధుడనయ్యాను. నాకు సంతానము లేదు. కాబట్టి యువరాజు పదవిని ఎవరికివ్వాలి? దీనికి యోగ్యులెవరు?' అని ప్రశ్నించారు. అంతట

ప్రధానాధ్యాపకుడు 'ఆ యువకుడు గుణములో, విద్యలో, ప్రవర్తనలో, స్వభావంలో అందరికంటే శ్రేష్ఠుడు, రాజభక్తుడు. అతనికే యువరాజ పదవినిస్తే సబబుగా ఉంటుంది' అని తెలియజేశాడు. మిగిలిన కార్యవర్గ సభ్యులంతా కూడా దీనికి ఏకగ్రీవంగా అంగీకరించారు. రాజుగారు కూడా చాలా సంతసించి, అందుకు అంగీకరించి అతనిని యువరాజుగా చేశారు.

ఇప్పటి వరకు మనం చూసిన విషయాన్ని ఆధ్యాత్మపరంగా అన్వయించుకుంటే, ఆ కథలో భగవంతుడే జ్ఞానియైన మహారాజు. శ్రద్ధగల సాధకుడే ఆ యువకుడు. ఉపదేశమిచ్చినవారే గురువు అయిన తల్లిదండ్రులు. సత్య భావంగల సాధకులే తోటి విద్యార్థులు. భగవంతునిపై ప్రేమగల మహాపురుషుడే ఆ ప్రధానాధ్యాపకుడు.

యువకునికి విద్యాభ్యాసమునకు, అన్నపానాదులకు వ్యవస్థ ఏర్పరచడము, ఇల్లు కూలగొట్టడము రాజు యొక్క శుభకర విధానమని భావించి, ఆనందంగా వుండటమంటే భగవంతుని యొక్క మంగళమయమైన విధానమును తెలిసికొనటవే. రాజుపై విశ్వాసముతో, శ్రద్ధతో వుండటమంటే భగవంతుని శరణుజొచ్చే సాధనమని తెలుసుకోవాలి. కాబట్టి మనకు ఏ కొద్దిగా లభించినా దానిని భగవంతుని దయాపూర్ణమైన విలాసమని తెలుసుకోవాలి. మన ద్వారా జరిగే కర్మలను భగవంతుని ఆరాధనగా తెలుసుకొని ఎల్లప్పుడూ భగవంతుని నామాన్ని స్మరిస్తూ ఆనందంలో తేలియాడాలి!

## శ్రద్ధాంజలి

శ్రీబాబూజీ భక్తులు శ్రీమతి దుర్గంపూడి సరోజని కుమారి గారు 25-8--2018 శనివారం నాడు శ్రీ సద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 93 సంవత్సరాలు. సద్గురు దేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక! వీరి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

# శ్రీ కృష్ణ కర్ణామృతము

(గత సంచిక తరువాయి) - సుశీలా ప్రసాద

**తృతీయాశ్వాసము - 85వ శ్లో॥**

**యన్నాభీ సరసీరుహాన్తరపుటే భృఙ్గాయమాణో విధిః**
**యద్వక్షః కమలా విలాస సదనః యచ్చక్షు షీచేన్దినే**
**యత్పాదాబ్జ వినిస్సృతా సురనదీ శమ్భో శ్శిరోభూషణమ్**
**యన్నామ స్మరణం ధునోతి దురితః పాయాత్సనః కేశవః ॥**

**తాత్పర్యము -**



బ్రహ్మకు పుట్టినిల్లయిన నాభి కమలము గలవాడును, లక్ష్మీదేవికి నివాసమైన వక్షస్థలము గలవాడును, సూర్యచంద్రులే నేత్రములుగా గలవాడును, శివునికి శిరోభూషణమైన గంగకు పుట్టినిల్లయిన పాదములు గలవాడును, సకల పాపహరములైన నామధేయములు గలవాడై, ఎవని నామస్మరణము పాపములను చెదర గొట్టుచున్నదో, ఆ ప్రసిద్ధుడైన శ్రీకృష్ణుడు మమ్ములను రక్షించుగాక!

## సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా అక్టోబరు 2018, నవంబరు 2018, మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొనండి.

అక్టోబరు 2018: AS 2098, 4238, 5667, 6446, 6575, 6768, 6939, 7137, 7176,
AS7177, 7367, 7368, 7369, 7372, 7377, 7381, 7388, 7603.
AS7389, 7390,7599.

నవంబరు 2018: AS 5489, 5715, 5718, 5720, 5721, 5722, 5723, 5736, 6639,
AS 6779, 6780, 6781, 6782, 6792, 6795, 7400, 7452, 7604,
AS 7605,7606,7607, 7608, 7609, 7610, 7612, 7614, 7615.

మేనేజరు

# యోగవాశిష్ఠము

(గత సంచిక తరువాయి) - సుషుమ్నా ప్రసాద

## ఇక్ష్వాకుని కథ

"సత్యము లేక బ్రహ్మమనే శిలమీద స్థిరంగా నిలబడు, ఈ విశ్వము నీ యొక్క సంపూర్ణమైన రూపమని భావించు. నీ మీద నీకు గట్టిపట్టు వుండాలి, ఎప్పుడైతే నీవు యేకత్వమనే జ్ఞాన దృక్పధమును సాధిస్తావో, అప్పుడు నీవు పునర్జన్మల నుండి విముక్తుడవయి, పరమాత్మలో లీనమవుతావు. అప్పడే నీవు బ్రహ్మా, విష్ణు, రుద్రులేమి చేశారో, అది చేయగలవు, ఎప్పుడైతే నీ మనసు అవధులు లేకుండ వున్నతమై, విస్తృతమౌతుందో, అప్పుడది దివ్య మనసుతో ఐక్యమై, దానిలో లీనమవుతుంది. నీవెప్పుడాత్మ జ్ఞానమును పొందుతావో, అప్పుడు నీవు బ్రహ్మా, విష్ణు, మహేశ్వరులు పొందిన స్థితిని పొందుతావు. ఈ దృశ్యమాన ప్రకృతి విజృంభణ యావత్తు బ్రహ్మా యొక్క క్రీడ. ఎవరైతే శాశ్వతమైన, ఆత్మానందమునునుభవిస్తాడో, అతని స్థితి నిరుపమానము. అతనికతనే సాటి. అతనితో పోల్చటానికి ధీటైన వారెవరూలేరు.



ఈ ప్రపంచము వున్నదనలేము, లేదన లేము, అది ఆత్మ స్వభావముకాదు. అనాత్మ స్వభావము కాదు, అది ఖాళీది కాదు, నిండుగా వున్నదికాదు, బ్రహ్మా సాక్షాత్కారము కాగానే మాయ, అదృశ్యమవుతుంది. జనన, మరణముల నుండి స్వేచ్ఛయే మోక్షము, మోక్షమే బ్రహ్మము, మోక్షములో దేశకాలాదులనేవి లేవు, అందులో బాహ్య స్థితి, అంతర్గత స్థితియనేవి లేవు, అహంకారము లేక వ్యక్తిగత వునికి విధ్వంసముచేస్తే, మోక్షము పొందుతాము. సంకల్పరాహిత్యమే మోక్షము. మాయారహితమే మోక్షము. బ్రహ్మా సాక్షాత్కారమే మోక్షము లేక స్వేచ్ఛ.

"ఎవరైతే తానేమి తింటున్నాడో, యేమి ధరిస్తున్నాడో, ఎలా నిద్రపోతున్నాడో యనే స్ఫురణ లేకుండా, నిర్వికారంగా వుంటాడో, అతనే యీ విశ్వానికంతటికీ, సార్వభౌముడుగా ప్రకాశిస్తాడు. అంటే సింహము యినప పంజరము నుండి ఛేదించుకొని వచ్చినట్లు, నీవు కులాలు, సంపద, పేదరికమనే ప్రాపంచిక ధర్మములనే సంకెళ్ళను ఛేదించుకుని రావాలి, సంసార భారమును తేలిక చేసుకో. తద్వారా నాశరహితము, లోపరహితమైన పదవిని పొందు సంపూర్ణమైన గంభీరత, ప్రసన్నతతో జనన, మరణ చక్రమునుండి స్వేచ్ఛను పొందు. అప్పుడు నీవు శాశ్వతమైన బ్రహ్మానందమును సంపూర్ణమైన సమతుల్యత నొడుదుడుకులు లేని, మానసిక ప్రశాంతతో అనుభవిస్తావు.

అట్టి వ్యక్తి యే జీవన్ముక్తుడు. అతను కర్మఫలితాల పట్ల నిరాసక్తుడు. మానవుడు తనను ప్రశంసించినా, అవమానించినా చలించడు. ప్రశంసను, అవమానమును ఒకేరకంగా స్వీకరిస్తాడు, తనను గౌరవించినందుకు, వారిని ప్రశంసించటము కాని అవమానించినందుకు బాధపడటముండదు.

అతనెవరికి హాని చేయడు, ఎవరూ అతనికి హానిచేయరు, అతనికే విధమైన మమకారము లేదు, అతని శరీరాన్ని ముక్కలు, ముక్కలు చేసినా అతను కించిత్తైనా చలించడు, బాధపడడు, అతను నిషేధములకు, నిర్బంధములకతీతుడు. కాని అతను వేదము లాదేశించినట్లు, ప్రవర్తిస్తాడు. అతను ప్రపంచములో సామాన్య మానవుని వలెనే పనిచేయవచ్చు, కాని తనవల్ల మాత్రమే ఆ పని జరుగుతున్నదనే భావనవుండదు. ప్రాపంచికావశ్యకతల పట్ల, అతని మనసున కెట్టి, అనుసంధానముండదు. సంపూర్తిగా నిరాసక్తంగా వుంటుంది. అతను లోక సంక్షేమము, సంరక్షణకే కృషి చేస్తాడు, అతనెవరినీ భయపెట్టడు. ఎవరిని చూచి భయపడడు, అట్టి వ్యక్తిని గౌరవించి, ఆరాధించాలి. అతను తుది శ్వాస పవిత్ర క్షేత్రమైన కాశీలో విడిచినా, లేక ఒక ఛండాలుని యింటిలోనో, అంటరాని జాతి వాడికుటీరములో తుది శ్వాస విడిచినా, అతను నిశ్చలంగా, నిర్మలంగా వుంటాడు. అట్టి వ్యక్తి యెప్పుడూ పరమాత్మలోనే లయమయివుంటాడు.

"అట్టి బ్రహ్మ స్థితికెదిగిన మహిమాన్వితులను నీవు గొప్ప గౌరవంతో, ఆరాధించాలి. ఈ భువి మీద వెలిసిన ప్రత్యక్ష దైవ స్వరూపులు వారు. ఎవరైతే పునర్జన్మ రాహిత్యము చేసుకొని, మోక్షమును పొందాలనుకొంటారో, వారట్టి వుదాత్తమైన మహనీయులను స్తుతించి, ప్రణమిల్లి, మహిమను కొనియాడి, ప్రణమిల్లాలి. వారు మహనీయులను గౌరవముతో, భక్తి భరితమైన హృదయంతో ప్రణమిల్లి, వారిని తరచు దర్శించాలి. అట్టి వారికి, మరల మరల సాష్టాంగ ప్రణామముతో గౌరవముతో, విధేయతతో, భక్తి భావముతో చేయాలి. జీవన్ముక్తులగా ప్రకాశించే మహిమాన్వితులకు భక్తి, ఆరాధన భావాలతో సేవచేయాలి, యజ్ఞ, యాగాదులు, వ్రతములు, ఆచరించినా అవి మహనీయులకు చేసిన సేవతో సరికావు. అట్టి మహాత్ములను సేవిస్తే, వారి హృదయాలు, పవిత్రతను సంతరించుకొంటాయి."

సాక్షాత్తు బ్రహ్మ దేవుడే మనువు రూపంలో యిక్ష్వాకునకు, సత్యమైన ప్రేమను ప్రబోధించి తన దివ్య నివాసమైన బ్రహ్మలోకమునకు తిరిగి వెళ్లాడు. మనువు ప్రబోధాన్న నుసరించి, తననడవడికను మలచుకొని, అంతిమ ధ్యేయమైన మోక్షమనే శాశ్వత పదవిని పొంది, బ్రహ్మానందసారమును జుర్రుకొన్నాడు.

ఓం తత్సత్

# హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

అక్టోబర్ 2018

04 గురువారం - శ్రీగురుదశమి - సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

15 సోమవారం - మూలా నక్షత్రం, సరస్వతీ పూజ, సాయంత్రం 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

17 బుధవారం - శ్రీదుర్గాష్టమి - శ్రీజగన్మాత సామూహిక కుంకుమ పూజలు,సాయంత్రం 5గం॥30నిలకు సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

18 గురువారం - మహర్నవమి. సాయంత్రం 5గం॥30నిలకు సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

19 శుక్రవారం - విజయ దశమి - ఉదయం 11గం. సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

24 బుధవారం - ఆశ్వీయుజ పౌర్ణమి - శ్రీమాతాజీవారి జన్మదిన మహోత్సవం, సాయంత్రం 5గం॥30నిలకు సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

నవంబర్ 2018

02 శుక్రవారం - శ్రీ గురుదశమి, సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీ సద్గురు పాద పూజ, భక్తసమారాధన.

06 మంగళవారం - నరక చతుర్దశి, సాయంత్రం 5-30ని॥ శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

07 బుధవారం - దీపావళి - ఉదయం 11 గం॥లకు శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

11 ఆదివారం - నాగుల చవితి, ఉదయం 11గం.లకు సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

19 సోమవారం - చిలుక ఏకాదశి - సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

20 మంగళవారం - క్షీరాబ్ధి ద్వాదశి - సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

23 శుక్రవారం - గురుపూర్ణిమ, గురునానక్ జయంతి, సాయంత్రం 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

26 సోమవారం - శ్రీ గురుదేవుల వార్షిక ఆరాధన ప్రారంభం. సాయంత్రం 5-30ని॥ శ్రీ సద్గురు పాద పూజ, భక్తసమారాధన.

# విచారణ

- పరాశర ప్రసాద్

జీవన్ముక్త స్థితిని సాధించడానికి నివృత్తి మార్గంలో విచారణ చేయాలి. వివేకవంతమైన విచారణకు తోడ్పడేది, సునిశితత్త్వము, సాత్వికత్వము కలిగిన సూక్ష్మ బుద్ధి మాత్రమే సుమా! సాధారణ మానవుడిలో స్థూలబుద్ధి తీక్షణత్వము, రజో తమో గుణాలతో వర్ధిల్లుతుంది. కాబట్టి స్థూలబుద్ధి చైతన్య వస్తువుకు దూరమవుతుంది. అంతేకాదు అది బహిర్ముఖమై ప్రాపంచిక వ్యవహారాలలో తలమునకలై వుంటుంది. అటువంటి బుద్ధి నివృత్తి మార్గంలో విచారణ చేయటం అసంభవం. బుద్ధి సూక్ష్మత సాధించాలంటే సద్గురుమూర్తి సమాశ్రయం అవశ్యం.

సాధారణ మానవుడిలో బుద్ధిలో తీక్షణత అంటే జీవభావం ఊడలు దిగిన మర్రి చెట్టులాగా విస్తరించి వుంటుంది. దానిని గురుదేవుల పరమానుగ్రహంతో జ్ఞాన ఖడ్గంతో మాత్రమే నిర్మూలించ సాధ్యపడుతుంది. గురూపదేశం పొందిన సాధకుడు మాత్రమే తత్త్వ విచారణకు అధికారి. సాధకునిలో సాంఖ్యదృష్టి తీవ్రమైనప్పుడే విచారణకి ఉపక్రమిస్తాడు. అతడే అధికారి. అధికారి అయిన సాధకుడు తన ధ్యేయం ఏమిటో గుర్తెరగాలి. అంతేకాదు దానిని సాధించాలన్న తీవ్ర తపన, ఆవేదన కలిగి వుండాలి. అన్నింటికి మించి తాను ఆశ్రయించిన సద్గురు మూర్తి ప్రసాదించిన బోధని మననం చేయాలి. ఉత్కృష్టమైన మానవ జన్మకు వచ్చి వట్టిచేతులతో మట్టిపాలు కావలసినదేనా? అని విచారణ చేయాలి. కాబట్టి విచారణకు అధికారి అయిన శిష్యుడు సద్గురుమూర్తి బోధించిన విషయాన్నే విచారణ చేయాలి.

సద్గురు మూర్తి బోధా శ్రవణంచేత రజో తమో గుణాలతో కూడిన బుద్ధి ఉత్తేజితమై ప్రాపంచిక వ్యవహారాల యందు అనాసక్తి పెంపొందుతుంది. దాని ద్వారా బుద్ధిలో విచారణ ప్రారంభమవుతుంది. మానవ జన్మ ఎలా సంప్రాప్తించింది? వచ్చిన ఈ సదావకాశాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి? అలా చేసుకోవాలంటే సద్గురుమూర్తి సమాశ్రయం అవశ్యమనే విషయం అవగతమై స్థిర చిత్తముతో విచారణ చేయగలుగుతాడు.

అలా విచారణ కొనసాగించటం ద్వారా సాధకునిలో ప్రాపంచిక సంబంధ బాంధవ్యాలు తగ్గిపోతాయి. సద్గురుమూర్తితోనే సంబంధం

విడదీయరానిదై వుంటుంది. దానిని సాధించిన సాధకునికి తప్పక తన ధ్యేయం అనుక్షణం మనస్సులో మెదులుతూ వుంటుంది. బుద్ధి సూక్ష్మతను సాధించిన ప్రయోజనం తేలికగా గుర్తించగలుగుతాడు. గమ్యాన్ని చేరగలుగుతాడు. అందువలన తత్వ విచారణ నాలుగు అంశాలతో కూడినదని శాస్త్రం వివరిస్తోంది.1. అధికారి, 2. విషయము, 3. సంబంధము, 4. ప్రయోజనము. విచారణ యొక్క ప్రయోజనమే మానవ జన్మ సార్థకత. అది సాధించటానికి సద్గురుమూర్తి మార్గదర్శకత్వము అవశ్యము అన్నేధి గుర్తించటానికి తోడ్పడేదే విచారణ.

## సమర్థ సద్గురు తెలుగు మ్యాగజైన్ పాఠకులకు చేయు సవినయ విన్నపము

మీరు తొలిసారిగా కట్టిన జీవిత చందా గడువు ముగిసి చాలా కాలమైనది. 2017 సంవత్సరంలో మేము చేసిన విన్నపానికి స్పందించి రెండు వేల మంది లైఫ్ మెంబర్స్‌లో, సుమారు 300 మంది పోషకులు/ రాజ పోషకులు/ మహారాజ పోషకులుగా మారారు. ఇంకా చాలామంది స్పందించ వలసినవారు ఉన్నారు.

వారందరికీ మేము చేసే విన్నపమేమనగా - మీ లైఫ్ మెంబర్‌షిప్ గడువు ముగిసినది కాబట్టి, ఈ క్రింద సూచించిన విధంగా చందా కట్టి పోషకులు/రాజ పోషకులు/మహారాజ పోషకులుగా నమోదు చేసికొనగలరని ఆశిస్తున్నాము.

ఆధ్యాత్మిక మాస పత్రికాభివృద్ధి కోరే దాతలను రూ.11,116/ -కట్టి మహారాజపోషకులుగా, రూ. 5,116/- కట్టి రాజపోషకులుగా చేరమని వేడుకుంటున్నాము.

1. లైఫ్ మెంబర్స్‌గా 20 సంవత్సరాల పైగా ఉన్న వారు తిరిగి రూ.1,116/ - కట్టి పోషకులుగా మారిన వారికి మరల 20 సంవత్సరాలు ఈ మాస పత్రిక పంపుతాము. కాబట్టి వారిని వెంటనే ఈ మొత్తం కట్టమని ప్రార్థిస్తున్నాము.

2. యాన్యువల్ మెంబర్స్‌ని కూడా రూ.1,116/-కట్టి పోషకులుగా మారమని కోరుతున్నాము.

మీ బంధు మిత్రులను, తోటి సహాధ్యాయులను సభ్యులుగా చేర్చమని కోరుతున్నాము. ఈ చందా రుసుము YSCKPM CHARITABLE TRUST - SAMARDHA SADGURU MAGAZINE A/C పేరుమీద MO/DD/Cheque గాని తీసి పంపించ ప్రార్థన.

సమర్థ సద్గురు యాజమాన్యం

# దుష్టుడుతో స్నేహం

- లాల్

ఒకప్పుడు ఒక అరణ్యంలో చెట్టుపైన ఒక కొంగ, ఒక కాకి నివసిస్తూ వుండేవి. కాకి చాలా చెడ్డది. ఆ సంగతి తెలిసి కూడా 'మనం మంచివాళ్ళమైతే ఇతరుల చెడు మనలను ఏమిచేస్తుంది?' అనుకొని కొంగ కాకితో సహవాసం సాగించింది.

ఒకనాడొక బాటసారి అటుగా వచ్చి ఎండ జాస్తిగా వుండటం చేత ఆ చెట్టు నీడను పడుకుని నిదురపోయాడు. కొంతసేపటికి ఆ బాటసారి ముఖం మీదకు ఎండ వచ్చింది. ఆ సంగతి గమనించిన మంచి బుద్ధిగల కొంగ తన రెక్కలను చాచి, నిదురపోయేవాడి ముఖం మీద నీడ పడేలాగ చేసింది.

కొంగను చూసి నవ్వి, కాకి వెటకారంగా బాటసారి మీద ఒక రాయి పడవేసి చెట్టు మీద నుండి ఎగిరిపోయింది. ఆ దెబ్బకు బాటసారి బాధతో కళ్ళు తెరచి పైకి చూశాడు. అతనికి చెట్టుపైనున్న కొంగ కనిపించింది. అదే తనపై రాయి వేసివుంటుందనుకొని ఆ రాయిని తీసి బలంగా కొంగపైకి విసిరాడు. ఆ దెబ్బకు కొంగ క్రిందపడి ప్రాణాలు విడిచింది. దుష్టులతో ప్రమాదం అని గుర్తించాలి.

శ్రీబాబూజీ మహరాజ్‌వారిచే స్థాపించబడిన శ్రీ హనుమత్ కాళీ ప్రసాద బాబుట్రస్ట్‌స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి, ఉపాధ్యాయ దినోత్సవము మరియు వినాయక చవితి కార్యక్రమాలను విద్యార్థులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.





# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమంలో కార్యక్రమాలు

అక్టోబర్ 2018

04 గురు- శ్రీ గురు దశమి, సత్సంగం,శ్రీ సద్గురు పాద పూజ.

07 ఆది - మాస శివరాత్రి, పావులూరు శాఖలో ఏకాహం.

09 మంగ - అమావాస్య.

అక్టోబర్ 10 బుధవారం నుండి అక్టోబర్ 21 ఆదివారం వరకు శ్రీ శరన్నవరాత్ర మహోత్సవములు.

10 బుధ - ఉదయం దీక్షా స్వీకారం, అఖండ జ్యోతి ప్రజ్వలనము. శ్రీరామానుజదాసుగారిచే శ్రీ దేవీ భాగవత ప్రవచన ప్రారంభం

15 సోమ - మూలా నక్షత్రం, శ్రీ సరస్వతీ పూజ.

17 బుధ - శ్రీ దుర్గాష్టమి.

18 గురు - మహర్నవమి మరియు విజయదశమి. -శ్రీ జగన్మాత సామూహిక కుంకుమ పూజలు,అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు.

19 శుక్ర - ఏకాదశి - ఏకాహం, శ్రీ జగన్మాత సామూహిక కుంకుమ పూజలు, 20 శని - దీక్షా విరమణ, బీజ పూరిత మంత్రాక్షతలతో శ్రీ మాతాజీ వారి ఆశీర్వచనము. సా॥ 7 గం. శ్రీ జగన్మాత నగరోత్సవము (ఊరేగింపు).

21 ఆదివారం - రాత్రి 7 గం॥లకు శ్రీసద్గురుపాదపూజా మహోత్సవం.

24 బుధ - ఆశ్వీయుజ పౌర్ణమి - శ్రీమాతాజీవారి జన్మదిన మహోత్సవం, శ్రీసద్గురు మండల దీక్ష ప్రారంభము. శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

నవంబర్ 2018

02 శుక్ర - శ్రీ గురుదశమి, సత్సంగం, శ్రీ సద్గురు పాద పూజ.

06 మంగ - నరక చతుర్దశి, మాసశివరాత్రి, శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం. , పావులూరు శాఖలో ఏకాహం

07 బుధ - దీపావళి అమావాస్య, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన, రాత్రి 8గం.లకు టపాకాయలు కాల్చుట.

11 ఆది- నాగుల చవితి.

11 ఆదివారం కార్తీక శుద్ధ చవితి నుండి నవంబరు 19 సోమవారం ఏకాదశి వరకు ప్రతిరోజూ ఉదయం శ్రీరామలింగేశ్వరస్వామివారికి పంచామృతాలతో, నవరసాలతో ఏకాదశ రుద్రాభిషేకాలు, లక్షబిల్వార్చన.
19 సోమవారం - కార్తీక శుద్ధ ఏకాదశి. - సామూహిక శ్రీ రమాసత్యనారాయణస్వామి వ్రతాలు.
20 మంగ - క్షీరాబ్ధి ద్వాదశి - శ్రీ సద్గురు పాద పూజ, భక్త సమారాధన.
23 శుక్ర -గురుపూర్ణిమ, గురునానక్ జయంతి, శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన, సాయంత్రం 6గం.లకు జ్వాలాతోరణం, శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఊరేగింపు. చాతుర్మాస్యదీక్ష పరి సమాప్తి.
కార్తీక బహుళ తదియ నవంబర్ 26 సోమవారం నుండి కార్తీక బహుళ ఏకాదశి డిశంబర్ 02 ఆదివారం వరకు శ్రీసద్గురుదేవుల త్రింశతి (30వ) వార్షిక పుణ్యారాధన మహోత్సవాలు.
26 సోమ - ఉదయము పూజ్యశ్రీ మాతాజీ వారిచే సాప్తాహ్నిక దీక్షా సంకల్పము, అఖండజ్యోతి ప్రజ్వలనము, పంచయజ్ఞ విధులతో దీక్షా ప్రారంభము. రాత్రి 7గం॥లకు శ్రీ సద్గురు దేవుల పుణ్యారాధన.
29 గురు - రాత్రి 7గం॥లకు శ్రీ సద్గురు దేవుల ఊంజల సేవ.(డోలోత్సవం)
30 శుక్రవారం - రాత్రి 7గం॥లకు రథోత్సవము.

***ఒక బంగారంతో రకరకాల పేర్లు, రూపములు గల నగలు చేయబడినట్లే; ఒకే దేవుడు వేరువేరు దేశములలో వేరువేరు కాలములలో, వేరువేరు రూపములతో పూజింపబడుతుంటాడు. కొందరు తండ్రిఅని, కొందరు తల్లిఅని భిన్నభిన్న భావాలతో అతనిని పూజిస్తూ ఉంటారు. ఇన్ని రూపనామభావములతో పూజింపబడు ఆ భగవంతుడు మాత్రం ఒక్కడే!***

***- శ్రీ రామకృష్ణ పరమహంస***

# పరిప్రశ్న

- పరాశర ప్రసాద్

పండితుల సభ జరుగుతోంది. వారంతా తీవ్రంగా చర్చిస్తూ 'భగవంతుడిని ఎవరైనా దర్శించారా? పోనీ దర్శించగలిగిన వారెవరైనా వున్నారా?' అది సాధ్యాసాధ్యములతో కూడిన విషయమేనా?' అనే చర్చ జరుగుతుండగా ఆ సభలోకి సద్గురుదేవులు ప్రవేశించటం జరిగింది. వెంటనే సద్గురుదేవులు కలుగజేసుకుని, "భగవంతుడిని దర్శించటం



అసాధ్యం కాదే! ఆయనను దర్శించిన మహాత్ములు ఎందరో వున్నారు. వారి చరిత్రలు మనకు తెలిసినవే కదా! అయితే నేను, నాది అనే భావన పోతే, దైవ దర్శనం తథ్యం" అన్నారు.

అయితే మానవుని వివిధ స్వభావాలకు కారణం వారి ఉపాధి. దేహాన్ని మార్చుకోలేరు కదా! అయితే దేహం శీతోష్ణాలకు గురికాకుండా, రక్షించుకునే మార్గం ఉంది. కాని మనస్సును గుణాల ప్రభావానికి సంకల్పాలకు గురికాకుండా చేయటం మానవునికి దుర్లభమే. కాని అసాధ్యం కాదు. మానవుని భిన్న భావాలకు కారణం మాయ. ఉపాధి అనే మాయ మానవుని సత్య మార్గానికి దూరం చేస్తుంది. సత్యవస్తువుని గుర్తించకుండా చేస్తుంది. మానవుడు మాయా ప్రభావానికి గురికావడానికి తోడ్పడేది మనస్సు. అందువలన మనస్సుని ముందుగా క్రమశిక్షణలో వుంచాలి. మనస్సుని స్వాధీనపరచుకోవాలంటే విధినిషేధాలను పాటించక తప్పదు.

పతంజలి సూచించిన అష్టాంగ యోగాలలో ముందుగా యమ, నియమ, ఆసనాలను ముందుగా అవలంబించవలసిన కారణము కూడా అదే సుమా! యమ అంటే ప్రవర్తనకి సంబంధించినది. మాట, క్రియ, ఇతరులతో సంబంధ బాంధవ్యాలు సవ్యంగా వుండాలి. నియమ అంటే అంతఃకరణకి సంబంధించినది. మనోవాక్కాయములు శుద్ధిగా వుండాలి. అంతేకాదు ఆసన శుద్ధి అంటే కాయాన్ని కొద్ది క్షణాలు

స్థిరంగా వుంచగలిగితే మనస్సు స్థిరపడుతుంది. వీటిని సాధించిన వారెవరైనా తప్పక దైవదర్శనం పొందటానికి అర్హులే సుమా!" అని శ్రీగురుదేవులు హెచ్చరించారు. దైవాన్ని దర్శించాలనే తీవ్ర ఆవేదన చెందే వ్యక్తికి మనస్సు తప్పక హెచ్చరిక చేసి స్పందిస్తుంది. 'ఇంతకాలం నన్ను విషయాదుల మీదకి పంపి, వాటిని ఆస్వాదించి నన్ను ఈ స్థితికి తీసుకువచ్చావు. ఇప్పటికైనా సత్య మార్గంలో ప్రయాణం చెయ్యి' అంటుంది.

అన్నిటికీ మించి మనస్సుని సమర్థులైన సద్గురుమూర్తి ఆధీనంలో వుంచి, ఆయన సందేశాలను శ్రవణంచేసి వాటిని ఆచరణలో పెట్టినవారికి, వారిలోనే ప్రకాశించే 'నేను' అనే సుఖమై, శాంతమై, అనంతమై, శుద్ధమై, నిత్యమై, సర్వవ్యాపకమైనదై సిద్ధిస్తుంది. మాయకు లోబడిన వాడికి మాత్రం 'నేను'కి బదులుగా నేను ప్రతిబింబమే గోచరిస్తుంది. అదే భ్రాంతి. ఆ భ్రాంతిలో వున్నవారు, పండితులైనా, పామరులైనా, ఎంతటి గొప్పవారైనా భగవంతుని దర్శించటం అసంభవం!

***తన గురువు అనంతశక్తి సంపన్నుడని దృఢంగా విశ్వసించిన ఒక శిష్యుడు గురునామాన్ని స్మరిస్తూ, ఏటిపై నడచివెళ్ళాడు. ఇది చూసిన గురువు 'ఓహో! నా నామమంలో ఇంత గొప్పశక్తి వున్నది కాబోలు! నేనంతటి గొప్పవాడను!' అనుకొని, మరునాడు 'నేను, నేను' అనుకొనుచూ నదిటి దాట ప్రయత్నించాడు. అతడు నీటిలో అడుగు పెట్టాడో లేదో బుడుంగున మునిగిపోయి మరణించాడు. శ్రద్ధ వలన ఎట్టిట అద్భుత విషయమునైనను సాధించవచ్చును. కానీ, అహం భావము సర్వ నాశనమును కలిగించును.***

***- శ్రీరామకృష్ణ పరమహంస.***

శుభాభినందనలతో ...


**Grand**

**R A D I A T O R S**

**AN ISO 9001:2008 CERTIFIED COMPANY**

Manufactures of Radiators (Automobile and Industrial), Oil Coolers, Air Coolers, After Coolers, Inter Coolers, Finned Tube Coolers, Shell and Tube Heat Exchngers,Tube Bundles,Condernsers,Cooling Coils,All Pre-Heaters, Large After Coolers and Mechanically Bonded Radiators









# GRAND RADIATORS

PLOT NO 131, BLOCK – D, AUTONAGAR,
VISAKHAPATNM -530012 ,AP, INDIA
TELPHONE: 0891-2517706, 2564538, FAX NO. 0891-2513660, 2502640
E-mail: grandradiator@yahoo.in Website: www.grandradiators.com

# అగర్తల

- పాలూరి కాళీప్రసాద్

మన దేశానికి ఈశాన్య ప్రాంతంలో త్రిపుర అనే రాష్ట్రం ఉంది. దాని రాజధాని అగర్తల. సువాసనలు వెదజల్లే అగరు వృక్షాలు ఎక్కువగా ఉండే స్థలం కాబట్టి దానికి అగర్తల అని పేరు. అలాగే అంతా ఈశ్వరునితో నిండి వున్న ఈ జగత్తులో స్థూల సూక్ష్మ కారణ దేహాలనే త్రిపురాలతో కూడిన ఈ రాష్ట్రం (శరీరానికి రాష్ట్రం అనే పేరు కూడా వుంది) ఏర్పడింది. దీనికి రాజధాని వాసనలతో నిండి వున్న కారణ శరీరం. దీనినే వాసనా దేహం అని కూడా అంటారు. జన్మజన్మాంతరాల నుండి అనేక వాసనలను ఇది మోసుకొంస్తూ వుంది. మానవ దేహాలన్నీ ఒకే విధంగా పంచభూతాలతో నిర్మితమైనా, ఒకే తల్లి కడుపున పుట్టిన పిల్లలకు కూడా చిన్నప్పటి నుండి వారివారి స్వభావాలలో ప్రవర్తనలో స్పష్టమైన తేడాలు మనకు కనిపిస్తూ వుంటాయి. అలాగే కొందరు పైకి ఎటువంటి కారణమూ కనిపించక పోయినా శైశవదశ నుండి ఏదో ఒక రంగంలో విశేషమైన ప్రతిభ కనబరుస్తూ వుంటారు. దీనికి కూడా కారణం పూర్వజన్మ వాసనలే.

ఈ వాసనలు మళ్ళీ మూడు రకాలుగా వుంటాయి. దేహవాసన, శాస్త్రవాసన, లోకవాసన. వీటి వలనే మనం ఎంతసేపూ నేను, నాది అనుకుంటూ మనం చూస్తున్న విషయాలనో, చదివిన విషయాలనో పరమ సత్యాలని నమ్ముతూ, మనుష్యుల అంతరంగాలు తెలిసికోకుండానే వారి వేష భాషలను బట్టి వారికి గుణాలను అంటగడుతూ వుంటాము. ఈ వాసనలు ఎంత బలవత్తరంగా వుంటాయనే దానికి ఒక చిన్న వుదాహరణ - సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మ విశ్వరూపాన్ని దర్శించి, లోకమంతా నిండి వున్నది ఆయనే అనే సత్యాన్ని కన్నులారా దర్శించి కూడా అర్జునుడు ఇంకా తన లోకవాసనను వదులుకోలేక కర్ణుణ్ణి 'సూతపుత్రా!' అని సంబోధిస్తాడు (భగవద్గీత 11/26). అదే సమయంలో వాసనా రహితుడైన వాసుదేవుడు మాత్రం 'కర్ణా!' అనే సంబోధిస్తాడు (భగవద్గీత 11/34). ఈ బలవత్తరమైన వాసనలే మన త్రిపురాలను మనకు ఆవరణగా అడ్డు పెట్టి, ఈశ్వరుని సర్వవ్యాపకత్వాన్ని మనలను గుర్తించనీయకుండా చేస్తున్నాయి.

మరి ఈ త్రిపురాలను హరించి జగత్తునంతా ఈశ్వరమయంగా దర్శించటం ఎలా? దానికి త్రిపురాసుర సంహారంలోనే మనకు ఉపాయం కనిపిస్తుంది. పరమేశ్వరుడు సూర్యచంద్రులనే చక్రాలుగా గల భూమి అనే రథాన్ని ఎక్కి, మేరు పర్వతాన్ని ధనస్సుగానూ, వాసుకిని నారిగానూ, నారాయణుని అస్త్రంగానూ చేసుకుని, త్రిపురాలను ఒక సరళరేఖలో నిలబెట్టి భస్మం చేస్తాడు.

అలాగే మనం కూడా సూర్యచంద్రులు కలిసే రెండు సంధ్యలలోనూ భూమిపై స్థిరాసనంలో కూర్చుని సాధన చేయాలి. ఇక మేరుపర్వతాన్ని ధీరత్వానికి ప్రతీకగా చెబుతారు. అలాగే మనం కూడా సాధనలో ధీరులమై వుండాలి. మరి వాసుకి అనే సర్పం ఈశ్వరునికి కంఠాభరణం. అంటే శంకరాభరణం. 'ఓంకార నాదానుసంధానమౌ గానమే శంకరాభరణము' అని మనం పాడుకుంటూ వుంటాము కదా. అంటే ధ్యానంలో ముందుగా మన మనస్సు నిర్మలమయ్యే వరకూ దీర్ఘంగా ఓంకారాన్ని నాభినుండి పూరించాలి. ఆ ఓంకార నాదానికి జాగృతమయ్యే కుండలినీ శక్తియే మనలోని వాసుకి. అప్పుడు దానిపై గురు లక్ష్యార్థమనే నారాయణాస్త్రాన్ని సంధించి, త్రిపురాలను ఒకే వరుసలో నిలబెట్టి, అంటే త్రికరణ శుద్ధిగా ధ్యానం చేస్తే అప్పుడు ఈ త్రిపురాల యందు గల వాసనలు దగ్ధమై విశ్వమంతా ఈశ్వరమయమనే జ్ఞానజ్యోతి మనలో ప్రకాశిస్తుంది.

**అక్టోబర్ నెలలో శ్రీమాతాజీ కార్యక్రమాలు**

4-10-18 పాల్వంచలో శ్రీ షిరిడీ సాయినాధుని సన్నిధిలో సత్సంగము.

7-10-18 పావులూరు, శ్రీకాళీవనాశ్రమ శాఖలో హరేరామనామ ఏకాహంలో పాల్గొంటారు.

25-10-18 పెద నిండ్రకొలను బ్రాంచ్‌కి వెళ్ళి అక్కడ శ్రీసద్గురు పాదపూజలో పాల్గొంటారు.

28-10-18 విశాఖపట్నం భక్తులు ఆనంద్‌గారింటికి వెడతారు.

31-10-18 న ఆశ్రమానికి వస్తారు.

(గత సంచిక తరువాయి)

# కైవల్యోపనిషత్

- రేఖ

ఈ కైవల్యోపనిషత్ ఋగ్వేద కాలంలోని ప్రసిద్ధి చెందిన ఆచార్యుడైన అశ్వలాయన మహర్షి వేసిన ప్రశ్నకు పరమగురువైన బ్రహ్మదేవుడు యిచ్చిన జవాబు. పరతత్త్వాన్ని మరింత తెలుసుకోవాలని అశ్వలాయన మహర్షి బ్రహ్మదేవుని ఆశ్రయించారు. ఈ గురుశిష్యులిద్దరూ కూడా సామాన్యులు కారు. గురువు దగ్గరకు వెళ్ళి తన సందేహ నివృత్తికొరకు ప్రశ్నించాలనుకునే సాధకుడు, సాధన చతుష్టయ సంపత్తిని కలిగి వుండి, బ్రహ్మవిద్యను అభ్యసించడానికి అర్హుడై వుండాలి. ఇక్కడ గురువు కూడా పరిపూర్ణ అనుభవం కలిగినవాడై వుండాలి. అప్పుడే శిష్యుని యొక్క సందేహ నివృత్తి అవుతుంది.

1. **అథాశ్వలాయనో భగవన్తమ్ ।**
**పరమేష్ఠినం ఉపసమేత్యోవాచ॥**

- అటుపిమ్మట అశ్వలాయనుడు, భగవంతుడైన బ్రహ్మదేవుని సమీపించి, ఇట్లు పలికెను.

'అథ' అనే పదంతో ఉపనిషత్తు మొదలయింది. 'అథ' అంటే అనంతరం, అటు పిమ్మట అని అర్థం. అంటే 'దేని తరువాత?' అనే ప్రశ్న మనకి ఉదయిస్తుంది. అటుపిమ్మట అంటే సాధన చతుష్టయ సంపత్తిని పొందిన తరువాత అని మనం చెప్పుకోవాలి. ఈ 'అథ' అనే శబ్దంతో అనేక ఉపనిషత్తులు ప్రారంభించటం జరిగింది. 'అథ' అనేది మంగళ వాచకం. సద్గురువుల వద్దకు శిష్యుడు వెళ్ళి, పరమాత్మ యొక్క యదార్థ తత్త్వాన్ని అవగాహన చేసికొని, ఆచరణలో పెట్టాలంటే, అతడు సాధన చతుష్టయ సంపత్తిని సమకూర్చుకున్నవాడయి వుండాలి. తద్వారా మనస్సును పరిపూర్ణంగా శుభ్రపరచుకోవడమవుతుంది. మనస్సనే పాత్ర నుండి విషయాదులు, సంకల్పాలు, తదితర భావాలు పూర్తిగా రహితమైతే బ్రహ్మవిద్య ఆ పాత్రలో నిలబడుతుంది. కనుక సాధకుడయినవాడు ఈ సాధన చతుష్టయ సంపత్తిని గురించి క్షుణ్ణంగా తెలిసికున్నవాడై వుండి గురువులను ఆశ్రయించాలి కనుక, వాని గురించి మనం కూడా

విపులంగా చెప్పుకుందాము.

**సాధన చతుష్టయ సంపత్తి -**

1. నిత్యాఽనిత్య వస్తు వివేకము (లేక సత్యాసత్య లేక ఆత్మానాత్మ విచారము లేక వివేకము.)

2. ఇహాఽముత్ర అర్థ ఫల భోగ విరాగము

3. శమాది షట్క సంపత్తి.

4. ముముక్షుత్వము.

**నిత్యాఽనిత్య వస్తు వివేకము -**

అనిత్యమైన ప్రపంచంలోనే నిత్యమైన వస్తువు కనిపించకుండా వుంది. ఆ నిత్య వస్తువు వల్లనే ప్రపంచంలోని అనిత్య వస్తువులన్నీ ప్రకాశిస్తున్నాయి. అనిత్యమైన ఈ దేహానికి ఆధారం నిత్యమైన చైతన్యమే. అదే ఆత్మవస్తువు అని కూడా పిలువబడుతోంది. ఈ ఆత్మ వస్తువు సకల చరాచర సృష్టి అంతా నిండి వున్నది. వివేకం అనేది మన దృష్టి కలిగి వుండాలి. మనస్సులో ఒక సంకల్పం బయలుదేరింది అంటే, విచారణ ద్వారా దానిని రహితం చేసుకుంటేగాని, ఆధ్యాత్మిక దృష్టి కలుగదు. ఎంతో బోధని తత్త్వాన్ని విని వున్నాం; వింటున్నాము. కానీ ఎంత విన్నా, శ్రవణం చేసినా దానిని మననం చేసుకుని, ఆచరణలో పెడితేనేగాని, విన్న బోధను మనం ఉపయోగించుకున్నట్లు కాదు.

**ఇహాఽముత్ర అర్థ ఫల భోగ విరాగము -**

ప్రపంచంలో ధర్మంగా వ్యవహరించాలి. సత్యానికి కట్టుబడి వుండాలి. జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, వాటికి చలించ కుండా, వివేక దృష్టితో విచారణ చేసి వాటిని వదిలిపెట్టాలి. దానినే వైరాగ్యం అంటారు. ఎప్పుడయితే వివేక దృష్టి దృఢంగా వుంటుందో, అప్పుడే వైరాగ్యం కూడా గట్టిపడి, శరీర భ్రాంతి కూడా తొలగిపోతుంది. అప్పుడు సాధకుడయినవాడికి ఇహలోక సుఖాలయందుగాని, పరలోక సుఖాల యందుగాని భ్రాంతి వుండదు. భగవంతుడిచ్చిన శరీరం సాధనకి పనికివచ్చేలా చేసి, సంఘసేవకి వినియోగపడేలా చేయమని భగవంతుడిని ప్రార్థిస్తాడు. ఇదే 'ఇహ అముత్ర అర్థ ఫల భోగ విరాగము.

-సశేషం

శుభాభినందనలతో ...



VennTech
Manufacturer of
Ventilation System /
Air Handling Equipments
for Marine applications
PRODUCTS :
Blowers
ATU'S
Coolers
Moisture Separaters
Heat Exchangers
PLOT NO: 1-125/17/A, MIE, HAFEEZPET, MIYAPUR, HYDERABAD – 500 049.
MOBILE: 9000410044, TEL : 040 – 64100589, FAX:040-23116650
E-MAIL: VENNTEC@GMAIL.COM

# సమర్థ సద్గురు నాథుని దివ్య చరిత్ర

## బళ్ళారి శాస్త్రిగారితో శ్రీబాబు

- విజయేశ్వరానంద ప్రసాద్

శాస్త్రిగారు తమ రెండవ కుమార్తె కృష్ణవేణికి ఒక సంపన్నులైన వారి సంబంధం తెచ్చారు. శ్రీబాబు అది మంచిదేనన్నారు. కాని కృష్ణవేణికి నచ్చలేదు. తరువాత ఏడేళ్ళ వరకు ఆమెకు వివాహం కాలేదు. శ్రీబాబు ఆమె చేత పద్ధెనిమిది శుక్రవారములు పూజలు చేయించిన తరువాత, పరశురామయ్యగారి మనుమడు రమణబాబుతో ఆమె వివాహం జరిగింది.



"శ్రీబాబును నమ్ముకొని అనన్య భక్తి విశ్వాసములతో కొలిచే వారిని వారు ఎట్టి పరిస్థితులలోనూ వదిలి పెట్టరు. కాని వారు చెప్పిన దానిని శిరసా వహించని యెడల, చాలా శ్రమ పడవలసి రావటమే గాక, మళ్ళీ తెలివి తెచ్చుకొని వారు చెప్పినట్లు ఆచరిస్తేనే పనులు చక్కగా నెరవేరుతాయి. ఆ తెలివిని కూడ శ్రీబాబే వారికి కలుగ జేస్తారు. అది వారి ఆశ్రిత వాత్సల్యము" అని శాస్త్రిగారు తమ డైరీలో వ్రాసుకున్నారు.

1962 ప్రాంతంలో ఒకసారి శ్రీబాబు భీమవరం తాతయ్యగారు, సీతయ్యగారు మొదలైన భక్తులతో బళ్ళారి వెళ్ళారు. శాస్త్రిగారిని వారి శ్రీమతిని వెంట బెట్టుకొని, శృంగేరి, గోకర్ణము, ఉడిపి, ధర్మస్థల, సుబ్రహ్మణ్య క్షేత్రములను దర్శింప జేశారు. "పదిరోజుల బాటు శ్రీబాబుతో కారులో ప్రయాణములు, క్షేత్ర దర్శనములు, తత్త్వ విచారణ రూపములో వారు అందించిన దివ్యబోధలు, సామాన్యుని వలె అందరితో కలిసిపోయి అలరిస్తూ మెలిగిన తీరు శ్రీబాబు యొక్క దివ్యత్వమును అవగాహన చేసుకొనేందుకు నాకొక మహదవకాశంగా లభించాయి. వారు తత్త్వ వేత్తలని, జాతి నీతి కుల గోత్ర దూరగులని, నామ రూప గుణ దోష రహితులని, దేశ కాల క్రియాదులకు అతీతులని గ్రహించ గలిగాను" అని శాస్త్రిగారు తమ స్వానుభవమును గూర్చి వ్రాసుకున్నారు.

1964లో శ్రీబాబు భక్తులతో శ్రీశైలంలో ఉన్నపుడు శాస్త్రిగారు అక్కడికి వెళ్ళారు. స్వామి వారికి సహస్ర ఘటాభిషేకము, లక్షపత్రి పూజ, అమ్మవారికి లక్షకుంకుమార్చన జరిగిన తరువాత, శాస్త్రిగారు బళ్ళారి అర్జెంటుగా వెళ్ళవలసి ఉన్నదని, శ్రీ బాబును శెలవడిగారు. శ్రీబాబు "అన్ని పూజలు చక్కగా చేసుకున్నారు గదా! ఈ రాత్రి ఆది దంపతులైన శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వాముల లీలా కళ్యాణ మహోత్సవము కూడ చూసి వెళ్ళండి" అన్నారు. శాస్త్రిగారు "అత్యవసరమైన పని. వెంటనే వెళ్ళక తప్పదు" అన్నారు. శ్రీబాబు "సరే మీ యిష్టము. బస్సు వెడితే వెళ్ళండి" అన్నారు.

శాస్త్రిగారు బస్సు టైము కంటె ఒక గంట ముందుగానే బస్ స్టాండుకి వెళ్ళి కూర్చున్నారు. రాత్రి పదకొండు గంటలకు బయలుదేరవలసిన బస్సు రెండైనా బయలుదేరలేదు. తీరా బయలుదేరి ఒక మైలు దూరం వెళ్ళేసరికి టైరు పగిలి బస్సు ఆగిపోయింది. అది మార్చుకొని తిరిగి బయలుదేరేసరికి తెల్లవారుజామున నాలుగు గంటలైంది. మళ్ళీ ఫర్లాంగు దూరం వెళ్ళగానే యింజను చెడిపోయింది. ఇక ఆ రోజుకు బస్సు బయలుదేరదని చెప్పారు. తెల్లవారి పోయింది. అప్పట్లో మళ్ళీ బళ్ళారికి వెళ్ళే బస్సు ఏమీ లేదు.

-సశేషం

## శ్రద్ధాంజలి

శ్రీబాబూజీ భక్తులు, ఆశ్రమవాసులు అయిన కుమారి గూడూరి సుశీలగారు (పోతునూరు సుశీల) 19-9-2018 బుధవారం నాడు శ్రీ సద్గురు సాయుజ్యం పొందారు. వీరు గత కొద్దికాలం నుండి ఆశ్రితాశ్రయంలో ఉంటున్నారు. వీరి వయస్సు 68 సంవత్సరాలు. సద్గురు దేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక!

వీరి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాము.

(గత సంచిక తరువాయి) **విష్ణు**  **కథలు** - రమణ ప్రసాద్

# శ్రీరామకృష్ణ పరమహంస

శౌచంలో, గృహోపకరణాలను యథాక్రమంలో ఉంచటంలో అతి జాగరూకత వహించేవాడు. చినిగిన దుస్తులు, చినిగిన చెప్పులంటే అతనికి తగని రోత. చెప్పులుగాని, గొడుగుగాని ఎక్కడా మరిచి ఎరుగడు.



సద్గురు వరేణ్యుడైన శ్రీరామకృష్ణులు ఈ రీతిగా మహోత్తమమైన ఆదర్శాలను తన జీవితం ద్వారా ప్రకటిస్తూ, నిద్రాహారాలు మరచి ముముక్షువులకి విశ్రాంతి లేకుండా చేసే ప్రబోధ పరంపరలో అతడి సుకుమార శరీరం సడలిపోసాగింది.

శ్రీరామకృష్ణుడి ఉపదేశాలు లోకానికి అవిచ్ఛిన్నంగా లభించాయి. 1884నాటికి అతడి అన్వర్థనామం కలకత్తా నగరం అంతా అతడి దివ్య భావాలు సజీవాలై, జన సమూహాలను ఆకర్షించాయి.

1885 సంవత్సరంలో అతడి కంఠంలో వ్రణం బయల్దేరింది. అతడిని కలకత్తా నగరంలో సుప్రసిద్ధుడైన మహేంద్రలాల్ సర్కార్ చేత చికిత్స చేయించసాగారు. అతడి వ్యాధి నానాటికి ప్రబలమైంది. అగ్ని కర్పూరాన్ని హరించినట్లు ఆ ఘోర వ్యాధి అతడి శరీరాన్ని హరించసాగింది. కాని అతడి బ్రహ్మానందానికి గాని, నిరంతర బ్రహ్మానుభూతికిగాని అణుమాత్రం లోపం రాలేదు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, వైద్యులూ, శిష్యులూ వారించినా, అఖండ విశ్వమానవ ప్రేమలో అంతిమ దినం దాకా జన సమూహాలకు బోధిస్తూనే ఉన్నారు. “ఈ శరీరం ఏమైతే నేమి? ఒక్క జీవికి సాయం చేయగలిగితే వెయ్యి సార్లు కుక్క జన్మ ఎత్తటానికైనా సంసిద్ధమే” అని ఆయన ప్రకటించారు.

శ్రద్ధా భక్తులతో ప్రియ శిష్యులు శ్రీరామకృష్ణుడిని సేవిస్తూ, అతడి మహోపదేశాలను ఆలకిస్తూ, ఆత్మ వికాసం పొందసాగారు. వారి హృదయాలలో

సోదరభావం పాదుకొని కాలక్రమాన శాఖోపశాఖలుగా వ్యాప్తమై శ్రీరామకృష్ణ సంఘమనే మహావృక్షానికి బీజమై ఒప్పింది.

సాక్షాత్కారం పొందాలనే తీవ్ర కాంక్షతో యువ శిష్యులు నరేంద్రనాథ్ నాయకత్వంలో శ్రీరామకృష్ణుని సేవిస్తుంటే, అతని చికిత్సకు అయ్యే ఖర్చులు గృహస్థ శిష్యులు భరించసాగారు. గురుదేవుల వ్యాధి శిష్యులందరినీ ఐక్య సూత్ర బద్ధులను గావించింది.

వ్యాధి ఎంత తీవ్రంగా ఉన్నా, మూర్తీభవించిన ఆధ్యాత్మిక శక్తితో శ్రీరామకృష్ణుడు అనేక దివ్యానుభూతులను అనేకులకు అనుగ్రహించసాగాడు.

1886వ సంత్సరం జనవరి 1వ తేదీన అతడు తన ఆశీర్వచనాన్ని కోరి వచ్చిన భక్తులందరిలో తన దివ్య సంకల్పంతో బ్రహ్మ స్థితిని జాగృతం చేశాడు. లోకకళ్యాణార్థం నరేంద్రుడికి (వివేకానంద) కొంతకాలం పిదప తన దివ్య శక్తులను ప్రసాదించాడు. గురువు అనుగ్రహంతో నరేంద్రుడు  ఇంతకుముందే నిర్వికల్ప సమాధి అనుభవాన్ని పొంది ధన్యుడైనాడు.

శ్రీరామకృష్ణుడు దాదాపు ఒక ఏడాది  వ్యాధిగ్రస్థుడై ఉన్నాడు. అంతిమ దినం  పరిగెత్తుకొని వచ్చింది. శ్రావణ కృష్ణ ప్రతిపత్ భానువారం రాత్రి దాదాపు ఒంటిగంటకు 1886 ఆగస్ట్ 16వ తేదీన శ్రీరామకృష్ణుడు అఖండ సచ్చిదానంద పరబ్రహ్మైక్యం పొందాడు.

శ్రీరామకృష్ణుడు తన భౌతిక శరీరాన్ని చాలించాడు. అయితేనేం అతడి దివ్య భావాలు సజీవాలై శ్రీరామకృష్ణ సేవాసంఘాలై దేశసేవయే కాక ప్రపంచ సేవలు కూడా చేస్తున్నాయి.

-సశేషం

---

Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL